RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 241, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 09 - డిసెంబర్ - 2025 , వెల రూ.5/-

## హైదరాబాద్ పేరును భాగ్యనగరంగా మార్చాలి

●హైదరాబాద్‌లో రోడ్డుకు ట్రంప్ పేరు... బండి సంజయ్ రియాక్షన్



●అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం పక్కన ఉన్న కీలక రహదారికి "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ"గా నామకరణం

# లక్ష్యం పెద్దదైనా సాధిస్తామనే నమ్మకం ఉంది

## ప్రపంచ పటంలో తెలంగాణ మంచి రాష్ట్రంగా ఎదగాలన్నదే తమ లక్ష్యం

- ఎంత కష్టమైనా అందరి సహకారంతో సాధించి తీరతాం
- దేశ స్వాతంత్ర్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించి భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్
- మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రాజ్యాంగ నిర్మాతల నుంచి ఎంతో స్ఫూర్తిని పొందాం







ఫ్యూచర్ సిటీ: ప్రపంచ పటంలో తెలంగాణ మంచి రాష్ట్రంగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని.. అది ఎంత కష్టమైనా అందరి సహకారంతో సాధించి తీరతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం భారత్ ఫ్యూచర్ సిటీలో అట్టహాసంగా ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025లో ఆయన ప్రసంగించారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం మన నాయకులు మిగతా.. 2లో




## బెంగళూరు తర్వాత ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ గణనీయ వాటాను కలిగి ఉంది: డీకే శివకుమార్

- ●బెంగళూరుతో హైదరాబాద్ నగరం పోటీ పడుతోందన్న డీకే శివకుమార్
- ●ఈ రెండు మహా నగరాలు ప్రపంచంతో పోటీ పడుతున్నాయని వ్యాఖ్య
- ●తెలంగాణ అభివృద్ధికి కర్ణాటక సహకరిస్తుందని హామీ




## నిర్ణీత లక్ష్యాలతో తెలంగాణ ముందుకెళ్తోంది

- 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలన్నదే లక్ష్యం
- "బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చాం
- వికసిత్ భారత్ దిశగా వేగంగా తెలంగాణ అడుగులు వేస్తోంది
- మాది.. స్థిరమైన, పారదర్శక ప్రభుత్వం. ఆవిష్కరణల్లో అన్ని రాష్ట్రాలకంటే ముందున్నాం,



# తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

## కొత్త రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందన్న ముఖ్యమంత్రి

2047 నాటికి సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామన్న ముఖ్యమంత్రి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనేది మా ఆశయమని వెల్లడి

## గతంలో ఐదేళ్లపాటు అభివృద్ధి ఆగిపోయింది..

# ఆదాయం తగ్గిపోయింది

## వైకాపా పాలన దెబ్బతో.. ఏపీ బ్రాండ్ దెబ్బతింది

రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాం



అమరావతి: గతంలో ఐదేళ్లపాటు అభివృద్ధి ఆగిపోయిందని, ఆదాయం తగ్గిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడిందని, కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని అన్నారు. "పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం గతంలో రూ.9వేల కోట్లు ఖర్చు చేశారు. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే విద్యుత్ రంగాన్ని సమర్థంగా నిలబెడుతున్నాం. వచ్చే ఏడాది కూడా విద్యుత్ రంగంలో సమర్థత పెంచుకుంటాం. వైకాపా పాలన దెబ్బకు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బతిన్నది. ఆ పార్టీ చేసిన దారుణాల వల్ల కొన్ని కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. ఇప్పుడు అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ అభివృద్ధి కొనసాగిస్తున్నాం. సాగు నీటి పంట గుంటలు తవ్వడంతోపాటు, చెక్ డ్యామ్‌లు కట్టాం. ఇంగ్లీష్ మీడియం పేరుతో విద్యా వ్యవస్థలో కూడా గతంలో డ్రామాలు చేశారు. విద్యా వ్యవస్థలోని బిల్లులు అన్నీ పెండింగ్‌లో పెట్టారు. వైకాపా ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లింది" అని చంద్రబాబు దుయ్యబట్టారు.

# 'ఇదొక మంత్రం'..

## 'వందేమాతరం'చర్చలో ప్రధాని మోదీ

- ★వందేమాతరం, వేదకాలాన్ని గుర్తు చేస్తుంది
- ★2047 నాటికి పూర్తి స్వావలంబన దిశగా
- ★జిన్నాకు వత్తాసు పలికారు, వందేమాతర గీతానికి ద్రోహం చేశారు




న్యూఢిల్లీ: వందేమాతరం గీతం మన స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన పాట...త్యాగం ,తపస్సుకు మార్గాన్ని చూపించిందని ప్రధాని మోదీ అన్నారు. ఈ పోరాటం ఏదో ఒక భూమి కోసం మాత్రమే కాదని వందేమాతరం మనకు అర్థమయ్యేలా చేసిందన్నారు. వందేమాతరం మన వేద కాలాన్ని గుర్తుకు తెస్తుంది. ఈ భూమి నా తల్లి అని, నేను ఈ భూమికి పుత్రుడిని అని చెబుతుంది. వందేమాతరం మాతృభూమికి సంబంధించిన పాట అని ఆయన కొనియాడారు.వందేమాతరం రుణాన్ని సమిష్టిగా అభినందించేందుకే, ఈ పాట కారణంగానే మనమందరం ఇక్కడ ఉన్నాము. వందేమాతరం రుణాన్ని మిగతా.. 2లో



## ఉక్రెయిన్ శాంతి చర్చలకు బ్రేక్.. జెలెన్‌స్కీపై ట్రంప్ అసంతృప్తి

- ●అమెరికా మధ్యవర్తిత్వంతో జరుగుతున్న ఉక్రెయిన్ శాంతి చర్చలకు విఘాతం
- ●శాంతి ప్రతిపాదనను జెలెన్‌స్కీ ఇంకా చదవలేదన్న డొనాల్డ్ ట్రంప్

# బెంగాల్ ఎలక్షన్స్ కోసమే "వందేమాతరం" స్టంట్

- ➤మోదీకి మాటలు ఎక్కువ చేతలు తక్కువ..
- ➤డైవర్ట్ పాలిటిక్స్ చేయడం బీజేపీకి వెన్నెతో పెట్టిన విద్య
- ➤భవిష్యత్తు ఆ పార్టీ చూడదని ప్రజలను చూడనివ్వదు
- ➤ వందేమాతరం అంటేనే ఓ చరిత్ర అని దేశంలోని కణం కణంలో అది జీవించే ఉంటుంది
- ➤వందేమాతరం పై చర్చ పేరుతో దేశం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర్య సమర యోధులపై ఆరోపణలు చేస్తున్నారు




ఢిల్లీ: పార్లమెంట్ లో వందేమాతరంపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడారు. దేశంలోని ఎన్నికల సంస్కరణలపై చర్చ పెట్టకుండా దాని నుంచి దృష్టి మరల్చడానికే కేంద్ర ప్రభుత్వం వందేమాతరంపై చర్చ పేరుతో కొత్త కార్యక్రమం ప్రారంభించిందని ఆరోపించారు. మిగతా.. 2లో



## మహిళలకు ఏపీ సర్కార్

# గుడ్ న్యూస్..

స్త్రీ నిధి పథకం కింద మరో రెండు నూతన పథకాలను ప్రవేశపెట్టాలి

8లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందించడానికి ప్రణాళికలు సిద్ధం

48గంటల్లోనే అకౌంట్‌లో రూ.8లక్షలు..

పనితీరు ఆధారంగా గ్రేడ్ల వారీగా లోన్లు

మహిళల ఆర్థిక స్వావలంబన కోసం..




## ఇండిగో సంక్షోభానికి ఆ సంస్థలోని అంతర్గత సమస్యలే కారణం

- ●రాజ్యసభలో ఇండిగో సంక్షోభంపై రగడ
- ●సిబ్బంది రోస్టరింగ్, ప్రణాళికలో వైఫల్యమే సమస్యకు మూలమన్న రామ్మోహన్
- ●టికెట్ ధరలు పెంచకుండా పరిమితులు విధించినట్లు వెల్లడి

## గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో
# మద్యం దుకాణాలు బంద్

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: డిసెంబర్ 11,14,17 తేదీలలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. డిసెంబర్ 11 న జరిగే ఎన్నికలకు డిసెంబర్ 9 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 11న ఎన్నికలు ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలి. (కొణిజర్ల,రఘునాథపాలెం, వైరా, బోనకల్, చింతకాని, మధిర, ఎర్రుపాలెం ) అదేవిదంగా డిసెంబర్ 14 న జరిగే ఎన్నికలకు డిసెంబర్ 12 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 14న ఎన్నికలు ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలి. (కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి,ముదిగొండ, నేలకొండపల్లి,తిరుమలాయపాలెం) డిసెంబర్ 17 న జరిగే ఎన్నికలకు డిసెంబర్ 15 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 17న ఎన్నికల ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ఆయా మండలల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలి. (ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ,వేంసూర్, సింగరేణి) అదేవిదంగా అయా తేదీలలో ఆయా మండలల్లో వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలలో భాగంగా మూసివేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలని కోరారు.

## ప్రశాంతత పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలి



ఖమ్మం, కూసుమంచి , నేటి శుభోదయ ::: గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి సూచించారు. కూసుమంచి మండలం సర్పంచ్



ఎన్నికలకు నామినేషన్ వేసిన అభ్యర్థులతో ఎన్నికల నియమ నిబంధనలపై విజయరామ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణికావేశంతో గొడవలకు పోయి కేసుల పాలు కావద్దని సూచించారు. పోలింగ్ సమయంలో అనవసర ఘర్షణలకు దిగిన, ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను ముందస్తూ బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని గొడవలు సృష్టించే అవకాశం ఇవ్వద్దని పేర్కొన్నారు. ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు,భయభ్రాంతులకు లోనుకాకుండా స్వేఛగా ఓటు హక్కు సద్వినియేగం చేసుకునే వాతావరణాన్ని కల్పించడానికి పోలీస్ శాఖ చేస్తున్న పటిష్టమైన చర్యలకు ప్రతిఒక్కరు సహకరించాలని అన్నారు. ప్రదానంగా బెల్ట్ షాపులు మద్యం అమ్మకాలు చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఘర్షణ వాతావరణం పూర్తిగా నిర్మూలించేలా ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐ సంజీవ్, ఎంపీడీఓ జాశ్వంత్ కుమార్, ఎస్సై నాగరాజు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ ను హత్య చేసిన మావోయిస్టులు








చింతూరు, నేటి శుభోదయ ::: ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో, నక్సలైట్లు రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్ గొంతు కోసి చంపారు. ఈ సంఘటన పమేడ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జరిగింది. నివేదికల ప్రకారం, నక్సలైట్లు గతంలో జెసిబి యంత్రం యొక్క క్లర్క్ ను కిడ్నాప్ చేశారు. కిడ్నాప్ గురించి తెలుసుకున్న కాంట్రాక్టర్ ఇంతియాజ్ అలీ క్లర్ను రక్షించడానికి వెళ్ళాడు, కానీ నక్సలైట్లు అతన్ని పట్టుకుని చంపారు. కాంట్రాక్టర్ను ఉత్తరప్రదేశ్ నివాసి ఇంతియాజ్ అలీగా గుర్తించారు. అతను నారాయణ్పూర్ జిల్లాలోని ధౌరాయ్ ప్రాంతంలో చాలా కాలంగా రోడ్డు నిర్మాణ పనుల్లో పాల్గొన్నాడు. నక్సలైట్లు అతన్ని చంపి మృతదేహాన్ని అడవిలో పడేశారు. బీజాపూర్ పోలీసు సూపరింటెండెంట్ జితేంద్ర యాదవ్ ఈ సంఘటనను ధృవీకరించారు. ఈ సంఘటన తర్వాత, నక్సలైట్లు గుమస్తాను విడిచిపెట్టారు. గుమస్తా ఈ సంఘటన గురించి కాంట్రాక్టర్ కుటుంబానికి సమాచారం అందించాడు, వారు పామెడ్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే, ఒక పోలీసు బృందం సంఘటనా స్థలానికి బయలుదేరింది. గుమస్తా వాంగ్మూలం ఆధారంగా, సంఘటన స్థలాన్ని గుర్తించామని, ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగు తున్నాయని పోలీసు సూపరింటెండెంట్ జితేంద్ర యాదవ్ తెలిపారు. కాంట్రాక్టర్ మృతదేహం ఇంకా లభ్యం కాలేదు. నక్సలైట్లు చాలా కాలంగా రోడ్డు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నారని, బెదిరింపు పోస్టర్లు అతికించడం ద్వారా హెచ్చరికలు జారీ చేశారని ఆయన అన్నారు.

## 14 న స్వరసుధ "పసందైన రోజు"



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: మధుర గాయకుడు ఘంటసాల 103వ జయంతిని పురస్కరించుకొని స్వరసుధ మ్యూజిక్ యూనిట్ ఆధ్వర్యంలో ఈ నెల 14న ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో 'పసందైన రోజు'శీర్షికన సినీ గానార్చన జరుగుతుందని సంస్థ అధ్యక్షుడు కొమర్రాజు మాధవరావు తెలిపారు. సోమవారం ఈ మేరకు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్,వరంగల్,ఖమ్మానికి చెందిన ప్రసిద్ధ గాయనీ గాయకులు తమ గళాలతో సంగీత ప్రియులను అలరించనున్నారని,హైదరాబాద్ కు చెందిన ప్రముఖ సంగీత దర్శకులు సూర్యతేజ,స్వరసుధ సంయుక్తంగా లైవ్ అర్కెస్ట్రా అందించనున్నట్లు వివరించారు.చిన్నారుల నృత్య ప్రదర్శనతో పాటు ప్రత్యేకమైన రాగమాలిక కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణలని,ఈ కార్యక్రమానికి పాటల ప్రేమికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంస్థ ఉపాధ్యక్షుడు వీవీ రెడ్డి,కోశాధికారి వినయ్ కుమార్,ప్రోగ్రాం ఆర్గనైజర్ పిన్నెల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతుడైన సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణకు సన్మానం

ఇల్లందు, నేటి శుభోదయ ::: ఇల్లందులో నాలుగు దశాబ్దాల క్రితం పత్రికా రంగంలో ప్రవేశించి, ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ ఎంతో కష్టపడి పనిచేసి, అంకితభావంతో విధులను నిర్వర్తించిన సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ ను స్థానిక 13వ నెంబర్ బస్తీలో గల 'విజ్ఞాన్ 'విద్యాసంస్థ లో సోమవారం ఘనంగా సన్మానించారు. సంస్థ ప్రిన్సిపాల్ సూర్యనారాయణ ను శాలువాతో సత్కరించి, సన్మాన పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో విజ్ఞాన్ విద్యా సంస్థ కరస్పాండెంట్ జి వి. నర్సయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర గణనీయ మైనదని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేసే పాత్రికేయులు అత్యంత అభినందనీయులని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందని ఆ రోజులలో ఉన్నత విద్యావంతుడైన సూర్యనారాయణ 41 సంవత్సరాల క్రితం ఇల్లెందులో జర్నలిస్టుగా పనిచేసి ప్రజల మన్ననలు, సమాజంలో గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అప్పట్లో స్థానికంగా కేవలం ఐదుగురు జర్నలిస్టు ఉండేవారని వారిలో సూర్యనారాయణ తన ఆంగ్ల భాషా ప్రావీణ్యం వల్ల ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్ప్రెస్, ఉదయం, ది గార్డియన్ తదితర పత్రికల్లో అంకితభావంతో పనిచేసి సూర్యనారాయణ ఉన్నత ప్రమాణాలు నెలకొల్పి, వృత్తినే దైవంగా భావించి, కష్టపడిపనిచేసే తత్వం తో ఇల్లందు పాత్రికేయరంగం లో



నూతనాధ్యాయాన్ని రచించారని ప్రశంసించారు. ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలపాటు జర్నలిస్ట్ గా పనిచేసిన సూర్యనారాయణ ను సన్మానించటం ఎంతో సంతోషం గా ఉందని అన్నారు. 'ప్రజా ప్రయోజనాలకై చేసే పవిత్రమైన సేవే జర్నలిజం ' అని పేర్కొన్న జోసెఫ్ పులిట్జర్ ఆదర్శాలను ఆచరణలో పెట్టిన ఉన్నత వ్యక్తిత్వం గల జర్నలిస్టుగా సూర్యనారాయణ చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఎలక్ట్రానిక్ మీడియా ఎంత అభివృద్ధిని సాధించినప్పటికి ప్రింట్ మీడియా లో వార్తపత్రికలకు ఎల్లపుడు ఆదరణ ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజాస్వామ్యం లో అత్యంత ప్రాధాన్యత ను సంతరించుకున్న మీడియా రంగానికి రానున్న కాలంలో ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో సన్మాన గ్రహీత సూర్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుగా పనిచేయడం ఎంతో అదృష్టమని, పాత్రికేయ వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని,సామాజిక బాధ్యతతో కూడుకున్నదని అన్నారు. ఈ వృత్తిలో కష్టపడి పనిచేసిన తనను గుర్తించి సన్మానించినందుకు విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యాసంస్థ తరపున సూర్యనారాయణ కు పెన్నులు ( కలములు ) బహూకరించారు. ఈ సన్మానకార్యక్రమం లో ఉపాధ్యాయులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదాతిదళానికి గీతం సేవలు

### రక్షణ సేకరణ నిర్వహణ వ్యవస్థను అభివృద్ధి చేసిన గీతం సీఎస్ఈ అధ్యాపకులు, విద్యార్థులు



పటాన్చెరు నేటి శుభోదయం : న్యూఢిల్లీలోని భారత సైన్యం, పదాతిదళ ప్రధాన కార్యాలయం కోసం 'రక్షణ సేకరణ నిర్వహణ వ్యవస్థ' అభివృద్ధి, విస్తరణకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు తోడ్పాటును అందించింది. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆచార్యురాలు ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ నేతృత్వంలోని నలుగురు సభ్యుల బృందం ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసింది. ప్రధాన పరిశోధకురాలిగా వ్యవహరించిన ప్రొఫెసర్ ప్రీతి 2025 మే నుంచి నవంబర్ వరకు ఈ ప్రాజెక్టును నడిపించారు. నిరంతరం దశలవారీ విస్తరణల ద్వారా సజావుగా పురోగతిని నిర్ధారించారు. ఆమెకు సహాయ పరిశోధకుడిగా (కో-ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్) డాక్టర్ ఎస్. రామకృష?, ఇద్దరు విద్యార్థి డెవలపర్లు- నిడదవోలు కుందన్, దిగుదాడి ప్రణశ్ రాహుల్ మద్దతు ఇచ్చారు. పదాతిదళంలో సేకరణ ప్రక్రియలను క్రమబద్ధీకరించి, బలోపేతం చేయడానికి రూపొందించిన ఈ వ్యవస్థ ఇప్పుడు పూర్తిగా సిద్ధమై, వినియోగ దశకు చేరుకుంది. ఇది జాతీయ రక్షణ కార్యకలాపాలకు గీతం హైదరాబాదు చేసిన గణనీయమైన సహకారాన్ని సూచిస్తోంది. ఈ విజయానికి గుర్తింపుగా, ఇండియన్ ఆర్మీ ఇన్ ఫాంట్రీ ప్రధాన కార్యాలయం ప్రొఫెసర్ ప్రీతి, ఆమె బృందాన్ని ఇటీవల జరిగిన తుది విస్తరణ, వ్యవస్థ ప్రదర్శన, సత్కార కార్యక్రమానికి న్యూఢిల్లీకి అధికారికంగా ఆహ్వానించింది. ఈ మైలురాయి గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి గర్వకారణంగా నిలుస్తుంది. ఇది ప్రభావవంతమైన, దేశ-కేంద్రీకృత సాంకేతిక ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రొఫెసర్ ప్రీతి నాయకత్వాన్ని బలోపేతం చేస్తుంది.

### కనుల పండువగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహొత్సవం
### పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ..



**(నేటి శుభోదయ):** పటాన్ చెరువు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధి గడ్డపోతారంలో బాశెట్టివేణు , ప్రదీప్ మరియు అయ్యప్ప స్వాములు వారు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు, ప్రతి ఒక్కరు రోజు ఎంతో బిజీగా జీవనం కొనసాగిస్తున్నారు దానితో పాటు కొంత ఆధ్యాత్మికతకు కూడా సమయం కేటాయిస్తే అందరూ భక్తి శ్రద్ధలతో పాటు సుఖ సంతోషంగా ఉండవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి, మాజీ యంపిపి రవీంద్ర గౌడ్, ఉపసర్పంచ్ పెంటేష్, తాజా మాజీ కౌన్సిలర్ కొర్ర శంకర్ నాయక్, 27వ వార్డు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్, నాయకులు అనిల్ కుమార్, శ్రీనివాస్, శ్రీధర్, బాలకృష్ణ, శ్రీశైలం యాదవ్, కొడకంచి నందు, కొడకంచి అర్జున్, కొడకంచి సాయి, బశెట్టి చందు, బశెట్టికార్తీక్, మరియు స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...

## భారత సాయుధ దళాల సేవలు అమూల్యం
### ' విజ్ఞాన్ 'లో ఫ్లాగ్ డే నిర్వహణ




ఇల్లందు, నేటి శుభోదయ ::: భారత సాయుధ దళాల సేవలు, త్యాగాలు నిరుపమానమని, అమూల్యమని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. డిసెంబర్ 7వ తేదీ భారత సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా ఆదివారం ఇల్లందులోని 'విజ్ఞాన్' విద్యాసంస్థలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాయుధ దళాల సేవలను, త్యాగాలను స్మరించుకోవడానికి దేశ ప్రజలు వారికి అండగా నిలబడాల్సిన బాధ్యతను గుర్తు చేసుకోవడానికి పతాక దినోత్సవం( ఫ్లాగ్ డే ) దోహదపడుతుందని, స్వాతంత్ర్యానంతరం వారి సంక్షేమం కోసం అప్పటి రక్షణ మంత్రి ఆధ్వర్యంలో ఒక వ్యవస్థ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవం జరుపుకోవాలని నిర?యించారని తెలియజేశారు. విద్యా సంస్థ ప్రిన్సిపల్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ దేశ రక్షణలో అమరులైన సైనికులు, మాజీ సైనికులు,వారి కుటుంబ సంక్షేమం కోసం నిధులు సేకరించడం ఈ దినోత్సవం యొక్క ఉద్దేశ్యమని 1993లో ఏర్పాటుచేసిన 'ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ఫండ్ 'అనే సంస్థ ఆ లక్ష్యం కొరకు పాటుపడుతుందని తెలియజేశారు. విద్యాసంస్థ కరస్పాండెంట్ జీవి.నరసయ్య విద్యార్థులకు' ఫ్లాగ్ డే స్టిక్కర్లు' పంపిణీ చేసి విరాళాల సేకరణ యొక్క ఆవశ్యకతను పిల్లలకు వివరించారు. దేశభద్రతకై నిరంతరం కంటిమీద కునుకు లేకుండా,అత్యంత కఠోర పరిస్థితులలో విధులు నిర్వర్తిస్తున్న త్రివిధ సాయుధ దళాల సంక్షేమ బాధ్యత ప్రభుత్వానిదే కాక దేశ ప్రజలందరిదీ అని తెలియజేసి దేశం వారికి సర్వదా ఎళీళీణపడివుంటుందని " గాలి దానిని కదిలిస్తే ఈ పతాకం ఎగరదు త్యాగం చేసే ప్రతీ యోధుడి చివరి శ్వాస తో అది రెప రెపలాడుతుంది " అనే ప్రసిద్ధ సందేశం తో ఈ సమావేశాన్ని ముగించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి / గ్రీవెన్స్ డే..

### ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ..
### ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయండి..,
### బాధితులకు భరోసా కల్పించండి.. ఎస్.హెచ్.ఓలకు ఫోన్ ద్వారా పలు సూచనలు..
### :జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్..



జిల్లా పోలీస్ కార్యాలయం, సంగారెడ్డి జిల్లా.నేటి శుభోదయం : సంగారెడ్డి, డిసెంబర్ 08: ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రాజావాణి కార్యక్రమాన్ని నిర్వహిచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు సమస్యలతో జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదిదారుల నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యను విని, సమస్యకు కారణమవుతున్న అంశాలపై సంబంధిత ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి కేసును పారదర్శకంగా దర్యాప్తు చేసి బాధితులకు భరోసా కల్పించాలని ఎస్పీ ఎస్.హెచ్.ఓలకు సూచించడం జరిగింది. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మీ సమస్యలు స్థానిక పోలీస్ స్టేషన్లలో పరిష్కారం కానప్పుడు ఎలాంటి ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లోనుకాకుండా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని ధైర్యంగా వినియోగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును ప్రత్యేకంగా సమీక్షిస్తూ, వాటి పురోగతిని పర్యవేక్షిస్తూ, త్వరిత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# తెలంగాణకు కేటాయించిన "కంపా" నిధుల వివరాలేంటి?

### అడవుల పునరుద్ధరణ, ప్రత్యామ్నాయ అటవీకరణ కోసం తీసుకున్న చర్యలు ఏంటి..? లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
### రూ. 3,852 కోట్లు వెచ్చించినట్లు తెలిపిన కేంద్ర అటవీ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్

న్యూ ఢిల్లీ, ఖమ్మం , నేటి శుభోదయ ::: సాగునీరు, విద్యుత్ సహా వివిధ రకాల ప్రాజెక్టుల కోసం తీసుకునే అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ఇచ్చే భూముల్లో అడవుల పునరుద్ధరణ, ప్రత్యామ్నాయ అటవీకరణ కోసం కాంపెన్సేటరీ అఫారేస్టేషన్ మేనేజ్మెంట్ ప్లానింగ్ అథారిటీ (కంపా) నిధులను తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటివరకు ఎన్ని కేటాయించారని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. అడవుల పునరుద్ధరణ కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.




### ఇప్పటివరకు రూ.3,852 కోట్ల కేటాయింపు

కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు కేటాయించే అటవీకరణ నిర్వహణ మరియు ప్రణాళిక అథారిటీ ( కంపా) నిధుల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటివరకు మొత్తం రూ. 3,852.61 కోట్లు అందించినట్లు కేంద్ర అటవీ శాఖ సహాయ మంత్రి తెలిపారు. క్షీణించిన అడవుల పునరుద్ధరణ, వన్యప్రాణుల ఆవాసాల మెరుగుదల, జీవవైవిధ్యాన్ని కాపాడే కార్యకలాపాలకు వీటిని కేటాయించాలనేది లక్ష్యం.

### సీఏఎఫ్ చట్టం ద్వారా ఇలా

పరిహార అటవీకరణ నిధి ( సిఏఎఫ్) చట్టం -2016 ద్వారా రాష్ట్ర నిధుల వినియోగం కోసం వార్షిక కార్యకలాపాల ప్రణాళిక(ఏపి ఓఎస్) రూపొందించినట్లు కేంద్ర సహాయ మంత్రి పేర్కొన్నారు. 2018 లో జత చేసిన నిబంధనల ప్రకారం కంపా నిధుల నుంచి రాష్ట్ర అటవీ శాఖకు పరిహార ఫండ్ కచ్చితంగా లభిస్తుందని వివరించారు.

## కాకునూరు గ్రామ ప్రజలకు హామీ పత్రము




కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ: సొంటి శ్రీనివాస్ - సొంటె శాంతయ్య, అను నేను కాకునూరు గ్రామ ప్రజలకు వ్రాసిన హామీ పత్రము. ఏమనగా గ్రామపంచాయతీ సర్పంచ్ గా నన్ను ఎన్నుకుంటే..నేను గాని నా కుటుంబ సభ్యులు గాని ఇప్పుడు ఉన్న ఆస్తులకు మించి అక్రమంగా ఎలాంటి ఆస్తులు సంపాదించము అని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నాము. గ్రామంలో పనులు చేయడానికి ప్రజల వద్ద చేయి చాచాను నిష్పక్షపాతంగా,నిజాయితీగా పని చేస్తాను. గ్రామ పంచాయతీ కి వచ్చే నిధులు, ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలందరికీ తెలిసేలా నోటీసు బోర్డులో పెడతాను.గ్రామ పంచాయితీ నిధులను అక్రమంగా ఖర్చులు చేయను.నేను నిష్పక్షపాతంగా పారదర్శకంగా ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన కొనసాగించగలను లేనియెడల ఆర్ టి ఆర్ ద్వారా నన్ను సర్పంచ్ పదవికి రాజీనామా కొరగలరని తెలియజేస్తూ హామీ పత్రం రాయించి సంతకం చూసి మీ చేతుల్లో పెడుతున్నాను. కావున నాయొక్క ఎన్నికల గుర్తు అయినా బ్యాట్ గుర్తుపై మీయొక్క అమూల్యమైన ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో కాకునూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నుకొనగలరు అని మనవి చేయుచున్నాను.

## నిర్దవెల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం..

### ఉంగరం గుర్తుకు ఓటు వేసి భాస్కర్ గౌడ్ ను గెలిపించాలని విజ్ఞప్తి..

### భారీ ఎత్తున తరలివచ్చిన జనం..



కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ మద్దతు ధరను గెలిపించి రేసులో కాంగ్రెస్ ను ముందు ఉంచాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి కోరారు. కేశంపేట మండలం నిర్దవెల్లి గ్రామంలో ఉంగరం గుర్తుతో పోటీ చేస్తున్న కాంగ్రెస్ మద్దతు దారు భాస్కర్ గౌడ్ ను మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివ ృద్ధి, పేదల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాలు వంటి ముఖ్య అంశాలపై కాంగ్రెస్ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో అధికార పార్టీ మద్దతుదారులు గెలిస్తే అభివ ృద్ధి పరంగా గ్రామాలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని ఈ సందరరేగా ఆయన వెల్లడించారు. భాస్కర్ గౌడ్ విజయం గ్రామానికి కొత్త మార్పులకు నాంది అవుతుందని ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో గతంలో ఎన్నడూ లేదంటగా పల్లె సీమలు ప్రగతి వైపు దూసుకుపోతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి ప్రచార కార్యక్రమానికి భారీ ఎత్తున మహిళలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో గ్రామంలో సందడి నెలకొంది..



## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### ఏసీపీ వసుంధర యాదవ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామం ఎన్నికలలో సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులకు స్థానిక ప్రజలకు, రాజకీయ నాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ అభ్యర్థులందరూ సామరస్య పూర్వకంగా ఎన్నికల నిర్వహణకు సహకారం అందించాలని కోరారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు. అభ్యర్థులందరూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు జరుపుకోవాలని, ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచించిన సమయంలోనే సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి పోలీసులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకు గాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని అన్నారు. సమావేశంలో ఏసీపీ సాంబరాజు, సిఐ, ఎస్సై పాల్గొన్నారు.



## సిపిఐ అభ్యర్థి మందడపు రాణిని గెలిపించండి : ఎం ఎల్ ఏ

### కూనంనేని సాంబశివరావు



మధిర, నేటి శుభోదయ ::: మండల పరిధిలోని మల్లారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థిని మందడపు రాణిని అఖండ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రజలను అభ్యర్థించారు. సోమవారం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా నేతలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని మందడపు రాణిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో మల్లారం ఎంపీటీసీగా గ్రామ అభివ ృద్ధికి సిపిఐ జిల్లా నాయకులు అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరావు సేవలను కొనియాడారు. కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థిని గెలిస్తేనే గ్రామం అన్ని విధాలుగా అభివ ృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామ అభివ ృద్ధికి భర్త అడుగుజాడల్లో నడుస్తూ సర్పంచ్ గా పోటీ చేస్తున్న మందడపు రాణి గెలుపుతోనే అభివ ృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మధిర మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు, ఇతర జిల్లా నాయకులు మండల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట్ లో సోమవారం

### శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పూజ ఘనంగా జరిగింది



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి డిసెంబర్ 08, 2025.: శివశంకర్, నరసింహ ఆధ్వర్యంలో మూసాపేట్ లో సోమవారం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ ఘనంగా జరిగింది .ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారు ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులను రమేష్ గారు అందించారు.భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తూము వేణు ,అశోక్, శంకర్ కొండల్ రెడ్డి ,శీను తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ చలానాలపై హైకోర్టు సీరియస్

### ఆ హక్కు మీకు లేదంటూ




హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణలో ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఈ-చలాన్లు విధించే విధానంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేసింది. చలాన్ల అమలులో పారదర్శకత లేదంటూ వి.రాఘవేంద్ర చారి దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం ఈ అంశంపై పూర్తి వివరణ ఇవ్వాలని రాష్ట్ర హోంశాఖకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్ రాఘవేంద్ర చారి, ట్రాఫిక్ పోలీసుల అమలు పద్ధతుల చట్టబద్ధతను ప్రశ్నించారు. ఈ పిటిషన్‌లో ఆయన ప్రధానంగా లేవనెత్తిన అంశాలు ఇలా ఉన్నాయి. ట్రాఫిక్ పోలీసులు తమకు కేటాయించిన అధికారిక పరికరాలకు బదులుగా సొంత మొబైల్ ఫోన్లతో వాహనాల ఫోటోలు తీసి చలాన్లు జారీ చేస్తున్నారు. తనపై కూడా ఇలాగే మూడు చలాన్లు విధించారని పిటిషనర్ కోర్టుకు తెలియజేశారు. వ్యక్తిగత మొబైల్ ఫోన్లు లేదా ధ ృవీకరించబడని పరికరాల ద్వారా తీసిన ఫోటోలు చట్టపరమైన సాక్ష్యంగా చెల్లవని, ప్రభుత్వం ఆమోదించిన నిఘా కెమెరాల ద్వారా మాత్రమే ట్రాఫిక్ ఉల్లంఘనలను రికార్డు చేయాలని పిటిషనర్ వాదించారు. చట్టబద్ధత లేని పద్ధతిలో చలాన్లు వేయడం వల్ల వాహనదారుల హక్కులు దెబ్బతింటాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ట్రాఫిక్ పోలీసు సిబ్బంది చట్టవిరుద్ధంగా జరిమానా మొత్తాలను నిర?యించడం న్యాయ పర్యవేక్షణ లేకుండా డబ్బు వసూలు చేయడంపై కూడా పిటిషనర్ అభ్యంతరం తెలిపారు. శిక్షను నిర?యించే అధికారం కేవలం జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌కు మాత్రమే ఉంటుందని క్షేత్రస్థాయిలోని కానిస్టేబుళ్లు లేదా ఇన్‌స్పెక్టర్లకు ఆ హక్కు ఉండదని పిటిషనర్ స్పష్టం చేశారు. ఈ రిట్ పిటిషన్ 2011 నాటి ప్రభుత్వ ఉత్తర్వు (జీవో) నెం. 108ని కూడా సవాలు చేసింది. ఈ జీవో పోలీసులకు వాహనాలను ఆపి, కాంపౌండ్ జరిమానాలు అక్కడికక్కడే వసూలు చేయడానికి అధికారం ఇస్తుంది. అయితే ఈ జీవో 108 చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం , ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేది అని పిటిషనర్ ఆరోపించారు. ఇది న్యాయవ్యవస్థకు ఉన్న అధికారాలను పోలీసులు వినియోగించుకోవడానికి అవకాశం ఇస్తుందని ఆయన ఆరోపించారు. పిటిషనర్ తరపు న్యాయవాది విజయ్ గోపాల్, పోలీసులు దశాబ్దాలుగా చట్టాలను ఉల్లంఘిస్తూ డబ్బు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. హోం శాఖ తరపున ఏజీపీ లక్ష్మీకాంత్ హాజరుకాగా జస్టిస్ మాధవి దేవి ప్రాథమిక వాదనలు విన్న తర్వాత చలాన్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ విధానంపై పూర్తి నివేదిక దాఖలు చేయడానికి రాష్ట్ర హోం శాఖకు నాలుగు వారాల సమయం ఇచ్చారు. ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితం జరిగిన విచారణలోనూ హైకోర్టు ట్రాఫిక్ అమలు తీరుపై కీలక వ్యాఖ్యలు చేసింది. ట్రాఫిక్ ఉల్లంఘనలకు చలాన్లు విధించిన తర్వాత వాటిపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు రాయితీలు ప్రకటించడంపై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రాయితీలు ఇవ్వడం వలన చట్టపరమైన పరిణామాలపై ప్రజల్లోని భయం బలహీనపడి, మరింత ట్రాఫిక్ క్రమశిక్షణ రాహిత్యాన్ని పెంచుతుందని హైకోర్టు పేర్కొంది.

## మహోన్నత ఘట్టం సాక్షాత్కరించిన రోజు డిసెంబర్ 9 : మాజీ ఎంపీ నామ

- 'తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో!' నినాదంతో ఢిల్లీని వణికించిన ఉద్యమం : మాజీ ఎంపీ నామ
- పార్లమెంట్ వేదికగా తెలంగాణ బిల్లు కోసం పోరాడిన రోజుల్ని గుర్తు చేసిన మాజీ ఎంపీ నామ
- తెలంగాణ పోరాటంలో అమరుల త్యాగాలను తరతరాలకు తెలియజేయాలి : మాజీ ఎంపీ నామ
- డిసెంబర్ 9 'విజయ్ దివాస్' ఘనంగా జరపాలి : పార్టీ శ్రేణులకు మాజీ ఎంపీ నామ పిలుపు



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని 'విజయ్ దివాస్'గా ఘనంగా నిర్వహించు కోవాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చిన నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించి కేసీఆర్ గారి దీక్ష, తెలంగాణ పోరాటం, అమరుల త్యాగాలను ప్రజలకు, భవిష్యత్ తరాలకు గుర్తుచేయాలని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పార్టీ శ్రేణులను కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆరు దశాబ్దాలుగా అనేక దశల్లో జరిగిన ఉద్యమంలో భాగంగా, స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకోవాలనే తుది సంకల్పంతో కేసీఆర్ చేపట్టిన దీక్ష ఫలించిన మహోన్నత ఘట్టం సాక్షత్కరించిన రోజు డిసెంబర్ 9 అని నామ గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగిందని నాటి తెలంగాణ పోరాటాన్ని, అమరుల త్యాగాలను నామ స్మరించుకున్నారు.

**చావు-బతుకుల మధ్య ఉన్న, తెలంగాణ రాష్ట్ర సాధన సంకల్పానికి ఊపిరి పోసిన నాయకుడు కేసీఆర్**

"తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో" అనే నినాదంతో మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని దేశ వ్యాప్తంగా ఉప్పొంగించిన ఘనత కేసీఆర్‌దేనని నామ పేర్కొన్నారు. ప్రాణాలకు తెగించి, నిమ్స్ ఆస్పత్రిలో చావు-బతుకుల మధ్య ఉండి కూడా తెలంగాణ రాష్ట్ర సాధన సంకల్పాన్ని ఊపిరి పోస్తూ ముందుకు నడిపిన నాయకుడు కేసీఆర్ అంటూ కొనియాడారు. నాడు పదిహేనవ లోక్‌సభలో తాను టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా, తెలంగాణ రైతు బిడ్డగా పార్లమెంట్‌లో జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో స్వయంగా కేసీఆర్ దీక్ష అంశాన్ని లేవనెత్తి సభలో చర్చకు తీసుకురావాలని పోరాడానన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం సహచర సభ్యుడు, ఒక ఉద్యమ నాయకుడు ఆమరణ నిరాహార దీక్షలో ఉండి చావు-బతుకుల మధ్య ఆస్పత్రిలో ఉన్నారని, ఆ దీక్షను విరమింపజేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆ సమావేశంలో తాను స్పష్టంగా చెప్పానన్నారు. తాను వ్యక్తం చేసిన అభిప్రాయానికి అన్ని పార్టీల వారు మద్దతు తెలిపారని, నాడు బీజేపీ తరపున దివంగత నేత సుష్మా స్వరాజ్ కూడా ఈ అంశాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రస్తావించారన్నారు. దీక్షలో ఉన్న కేసీఆర్ పరిస్థితిని పార్లమెంట్ వేదికపై గట్టిగా ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టాలని నిరంతరం గళమెత్తామని తెలిపారు. అంతేకాకుండా స్పీకర్ ఫార్మాట్‌లో తాను, కేసీఆర్ ఇద్దరం కూడా రాజీనామా పత్రాలు సమర్పించిన విషయాన్ని ఈ సందరరేగా నామ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై పార్లమెంట్‌లో గళమెత్తి, సభను స్థంభింపజేసిన రోజులవని తెలియజేసారు. ఆ పోరాటాల ఫలితంగానే తెలంగాణ బిల్లు ముందుకు వచ్చి రాష్ట్ర ఆవిరాహేనికి దారి తీసిందని స్పష్టం చేశారు.



**తెలంగాణ చరిత్రను తరతరాలకు గుర్తు చేయాలి**


**తెలంగాణ రైతు బిడ్డగా బిల్లు పై తొలి ఓటు**

ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నాడు తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు నిరంతరం తమ వాణి వినిపించారన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమం ఉప్పొంగి, ఢిల్లీ మెడలు వంచి చివరికి తెలంగాణ సాధించామన్నారు, తెలంగాణ బిల్లు లోక్‌సభలో ప్రవేశపెట్టిన వేళ స్వరాష్ట్రం కోసం తెలంగాణ రైతు బిడ్డగా తానే తొలి ఓటు వేసిన విషయాన్ని నామ తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్ర ఆవిరావం జరిగిందన్నారు. కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా ప్రాణాలకు తెగించి తెలంగాణ తీసుకొచ్చారని, ఆనాటి ఉద్యమ స్ఫూర్తి, అమరుల త్యాగం నేటి తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువరాదన్నారు. అందుకే డిసెంబర్ 9 'విజయ్ దివాస్'ను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించి ఉద్యమ చరిత్రను ప్రజలకు గుర్తు చేయాలని నామ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## కేర్ బంజారా హిల్స్‌లో అరుదైన పారాథైరాయిడ్ శస్త్రచికిత్స విజయవంతం

### 25 ఏళ్ల యువకుడికి మళ్లీ నడిచే శక్తి – జీవనోపాధి పునరుద్ధరణ

సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి హైదరాబాద్, డిసెంబర్ 8, 2025: బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ వైద్య బ ృందం ఒక అరుదైన మరియు అత్యంత ప్రమాదకరమైన కేసును విజయవంతంగా చికిత్స చేసింది. 25 ఏళ్ల క్యాబ్ డ్రైవర్ షేక్ అబ్దుల్ ఖాదర్‌కు పారాథైరాయిడ్‌లో దాగి ఉన్న కణితి (ట్యూమర్) కారణంగా తీవ్ర మెటబాలిక్ బోన్ వ్యాధి వచ్చింది. ఈ సమస్య వల్ల అతను దాదాపు ఏడాది పాటు మంచానికే పరిమితమై, నిలబడడం, నడ శక్తిని కూడా కోల్పోయాడు. అతడి ఒక్కరే కుటుంబానికి ఆదుకునే వ్యక్తి కావడంతో, ఈ వ్యాధి అతని కుటుంబం మొత్తం జీవనోపాధిని ప్రమాదంలోకి నెట్టింది. అతని ఇంట్లో ఒకే ఒక్క ఆదాయస్తంభం అయిన ఆ యువకుడు, గుర్తించబడని పారాథైరాయిడ్ కణితి కారణంగా ఏర్పడే తీవ్రమైన జీవక్రియ ఎముక వ్యాధి వల్ల నిలబడే, నడిచే శక్తిని క్రమంగా పూర్తిగా కోల్పోయాడు. ఇప్పటికే పరిస్థితి కఠినంగా ఉన్నప్పటికీ, కుడి బొటనవేలు ఇనెక్షన్‌తో పాటు టెర్మినల్-స్టేజ్ 'బ్రౌన్ ట్యూమర్' ఏర్పడటం వల్ల పరిస్థితి ఇంకా విషమించింది. దీనివల్ల భరించలేని నొప్పి, తీవ్రమైన వాపు, చేతకాని స్థితి ఏర్పడి, రోజువారీ జీవితమే కష్టసాధ్యమైంది. ఇతర ఆసుపత్రుల్లో ఎన్నో సార్లు పరీక్షలు చేయించుకున్నా, అసలు సమస్య ఏంటో గుర్తించడం సాధ్యం కాలేదు. చివరకు బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్‌కు వచ్చిన తర్వాతే, అసలు కారణం బయటపడింది. సర్జికల్ ఎండోక్రినాలజిస్ట్ – సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సంగీత ఝా నేత ృత్వంలో జరిగిన సవివరమైన నిర్ధారణ పరీక్షల్లో, రోగనిర్ధారణ చాలా క్లిష్టమైన అరుదైన ఇంట్రాథైరాయిడల్ పారాథైరాయిడ్ ట్యూమర్ ఉన్నట్లు వెల్లడైంది. పూర్తి ఖచ్చితత్వంతో చేసిన శస్త్రచికిత్స ద్వారా కణితిని విజయవంతంగా తొలగించారు. శస్త్రచికిత్స తర్వాత రోగి కేవలం మూడు వారాల్లోనే అదుతేంగా కోలుకుంటున్నాడు. బ్రౌన్ ట్యూమర్ వాపు దాదాపు 50% తగ్గింది. క్రియాశీల ఇనెక్షన్ పూర్తిగా తగ్గింది. అలాగే నడక శక్తి, చలనం మెల్లగా పునరుద్ధరించబడుతున్నాయి. ఈ కేసు గురించి బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్స్ సర్జికల్ ఎండోక్రినాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సంగీత ఝా మాట్లాడుతూ, "థైరాయిడ్ గ్రంథి వద్ద ఉండే పారాథైరాయిడ్ కణితులు చాలా అరుదుగా కనిపిస్తాయి. చాలా సందరాల్లో వాటిని గుర్తించకుండా మిస్ అవుతారు. ఈ కణితులు శరీర జీవక్రియపై తీవ్రమైన ప్రభావం చూపుతాయి. అందుకే ముందస్తుగా రోగాన్ని గుర్తించడం, ఖచ్చితమైన శస్త్రచికిత్స చేయడం చాలా అవసరం. ఖాదర్ వేగంగా కోలుకోవడం, ప్రత్యేకమైన ఎండోక్రైన్ సంరక్షణ ఎంత ముఖ్యమో, అలాగే సరైన సమయంలో చికిత్స ప్రారంభిస్తే ఎంత మంచి ఫలితం వస్తుందో నిరూపిస్తుంది. మా మీద నమ్మకం ఉంచినందుకు రోగి కుటుంబానికి ధన్యవాదాలు. ఈ విజయవంతమైన ఫలితాన్ని అందించిన మా బ ృందం పట్ల నాకు గర్వంగా ఉంది" తెలిపారు. కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ మాట్లాడుతూ, "ఈ విజయంతో కేర్ బంజారా వైద్య బ ృందం యొక్క అసలు స్ఫూర్తి బయటపడింది. ఎంత క్లిష్టమైన కేసు అయినా, మా వైద్య నైపుణ్యం, బ ృంద సమన్వయం, అంకితభావం కలిసి పనిచేస్తాయి. డాక్టర్ సంగీత ఖచ్చితమైన చికిత్స, పూర్తిస్థాయి అంకితభావయమేము ప్రతిరోజూ పాటించే ఉన్నత ప్రమాణాలకు నిదర్శనం. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్లిష్ట కేసులకు ఆశను కలిగించే, ప్రపంచ స్థాయి వైద్యం అందించే కేంద్రంగా మా ఆసుపత్రిని మరింత బలపరుస్తాం" అని తెలిపారు.





## పన్ను చెల్లించని క్రిఫ్టో కరెన్సీ సంస్థలపై చర్యలు

### - ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు, ఢిల్లీ, నేటి శుభోదయ ::: ఆదాయపు పన్ను చట్టం కింద నిబంధనలను పాటించని ఆఫ్ షోర్ క్రిఫ్టో కరెన్సీ ఎక్స్చేంజిలపై చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలియజేశారు. ఈమేరకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. మనీ లాండరింగ్ కార్యకలాపాలు, ఉగ్రవాదానికి నిధులు సమకూర్చే సంస్థల నియంత్రణకు ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ నేతృత్వంలో వర్చువల్ అసెట్స్ సర్వీస్ ప్రొవైడర్లను రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆదాయపన్ను చట్టం 1961 సెక్షన్ 133 ఏ కింద 3 క్రిఫ్టో ఎక్స్చేంజిలపై దాడులు చేయగా, నిబంధనలు పాటించని 39.8 కోట్ల విలువైన లావాదేవీలు, 125.79 కోట్ల విలువైన లెక్కల్లో చూపని ఆదాయం బయటపడ్డాయని మంత్రి సమాధానం ఇచ్చారు. ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 133 ఏ కింద గత మూడేళ్లలో అనేక క్రిఫ్టో ఎక్స్చేంజి సంస్థలపై సర్వే చేపట్టగా వర్చువల్ డిజిటల్ ఆస్తులకు చెందిన లెక్కల్లో చూపని 888.82 కోట్ల ఆదాయం బయటపడిందని వెల్లడించారు. క్రిఫ్టో సంస్థల నుంచి వసూలు చేసిన పన్నులకు సంబంధించి రాష్ట్రాల వారీగా వివరాలు కోరుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇస్తూ క్రిఫ్టో ఎక్స్చేంజిల నుంచి 2024- 25 ఏడాదికి వసూలు చేసిన ఆదాయపన్ను లెక్కల ప్రకారం 293.40 కోట్లతో మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉండగా, 133.94 కోట్లతో గుజరాత్ రెండో స్థానంలో ఉందని తెలిపారు. క్రిఫ్టో ఎక్స్చేంజిలు తక్కువగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ 12 లక్షల పన్ను వసూళ్లతో 10వ స్థానంలో ఉన్నట్లు తెలిపారు.

## కోరుకొండలో మండల 'దళితుల ఆత్మీయ కలయిక' విజయవంతం..

### అధిక సంఖ్యలో హాజరైన దళిత సంఘాలు సభ్యులు..





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె):: తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం దళితులు ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం కోరుకొండ శివారులో గుర్రాల బొమ్మల వద్ద ఎస్ బి వెంచర్లులో దళితుల ఆత్మీయ కలయిక వనభోజనాలు కార్యక్రమం ఘన విజయం సాధించింది. కోరుకొండ మండలం ఉన్నటువంటి దళిత నాయకులు, సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళితులందరూ కలిసికట్టుగా ఉండాలని మన బలం ఏంటో నిరూపించుకోవాలని చట్టసభలో కూడా మనం నిలబడాలని నాయకులు ప్రసంగించారు. సీనియర్. నాయకులు నక్క రాంబాబు, పిట్టా కృష్ణ, ఖండవల్లి లక్ష్మీ, కొయ్య సామ్యూల్, పండ అబ్బాయి, గండి విజయ్ కుమార్, పిట్ట వరప్రసాద్, నొక్కి అప్పారావు, ఎన్ టీ వి దుర్గారావు, మాదే రామచంద్రరావు, గొంతు కేశవ, గొల్లపల్లి అరుణ్ కుమార్, ఇందుగుమిల్లి సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. ఐకమత్యంగా వుంటే ఏమైనా సాధించగలమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి ప్రసాద్, నక్కా సుబ్బారావు, ఏడిది పండు, నత్తల సత్యనారాయణ, ధారా వరప్రసాద్, సానపు వెంకట్, తాతపూడి చక్రవర్తి, డీకేళి వెంకటేష్, గోంతి లక్ష్మణ్, బాలాజీ, రాయుడు యేసు, జైకర్, నాతల జయబాబు తదితరులు పాల్గొన్నారు.






## శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో అత్యంత వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి హెూమ పూజలు



గుడివాడ, డిసెంబర్ 8 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవస్థాన మండపంలో శ్రీ లక్ష్మీ గణపతి హెూమ పూజలు ఘనంగా జరిగాయి. 100 మంది దంపతుల జంటలు పీటలపై కూర్చొని పూజలు చేశారు. లోక కళ్యాణార్థమై విశిష్టత కలిగిన శ్రీ సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయంలో లక్ష్మీ గణపతి హెూమ పూజలు నిర్వహిస్తున్నామని దేవస్థానం ధర్మకర్తల కమిటీ చైర్మన్ శాయన రాజేష్ తెలిపారు. దేవస్థాన పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భక్తులు దాతలు తమ వంతు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హెూమ పూజల్లో దేవస్థానం యార్లగడ్డ వాసు, కమిటీ సభ్యులు , లోయ వాసు, పంచమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## వాగ్దానాలు కాదు, పనులు మాట -మల్కాజిగిరికి నూతన దిశ చూపుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



నేరెడ్ మెట్, డిసెంబర్ 8: **(నేటి శుభోదయ):** మల్కాజిగిరి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి సేవలు ప్రశంసనీయం గా ఉన్నాయని మాజీ కార్పొరేటర్ నిర్గొండ జగదీష్ గౌడ్ తెలిపారు. అధికారులు స్పందించేలా ఒత్తిడి తీసుకువెళ్లడం, అవసరమైన నిధులు సాధించడం ద్వారా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. బ్రాహ్మణ విద్యార్థుల విదేశీ విద్య సహాయం, వడ్డెర కులస్తుల సమస్యలు, రేషన్ దుకాణాల పరిపాలన, కూలీ కార్మికుల ఇబ్బందులు వంటి అంశాలపై శాసనసభలో గళమెత్తుతున్నారని చెప్పారు. నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి కాపాడడం, పేదలు నివసిస్తున్న బస్తీల సర్వే నంబర్లు రద్దు చేయించడం, మల్కాజిగిరిలో హైడ్రా యూనిట్ పై కఠినంగా పోరాడి ప్రభుత్వం నిర్ణయం మార్చుకునేలా చేసిన ఘటన ప్రజాభిమానాన్ని సంపాదించిందన్నారు. ప్రజా సమస్యలను నేరుగా విని చర్యలు చేపట్టే నేతగా ఎమ్మెల్యే రాజశేఖరరెడ్డి ముందుకుసాగుతున్నారని మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్ అభిప్రాయపడ్డారు.



# సర్పంచ్ అధికారాలు..విధులేంటో తెలుసా.?



వైరా నేటి శుభోదయ: స్థానిక సంస్థల ఎన్నికలు..గ్రామాలలో ఎన్నికల హడావుడి నెలకొంది.అయితే సర్పంచ్ అధికారా లేమిటి ? నిర్వహించాల్సిన నిధులు ఏంటని విషయాన్ని సర్పంచ్ గా బరిలో ఉన్న అభ్యర్థులకు తెలుసా? గ్రామాలలో పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది.మూడో విడత పోలింగ్ కేంద్రాల్లో జరిగే గ్రామాలలో ఉదయం..సాయంత్రం అనే తేడా లేకుండా పోటీలో ఉన్న అభ్యర్థులు వారి అ నుచరులు వీధులలో ఇంటింటికి తిరుగుతూ..ఓట్లు అభ్యర్థిస్తున్నారు. పంచా యతీ రాజ్ చట్టం సర్పంచుల అధికారాలతో పాటు..వారు నిర్వహించాల్సిన బాధ్యతలను స్పష్టంగా నిర్వచించింది. వీధి నిర్వహణలో సర్పంచులకు విశేష అధికారాలు కట్టబెట్టింది.ఆ కారణంగా కోర్టులో కేసులు వేసేందుకు వీలు లేకు ండా రక్షణ సైతం కల్పించింది.

### సర్పంచులు ఇవి చేయాల్సిందే..

సామూహిక మరుగుదొడ్ల ఏర్పాటు..బావుల మరమ్మతులు..పూడికతీత..జ నన మరణాల నమోదు..వ్యాధుల నివారణకు చర్యలు..స్మశాన వాటికల ని ర్వహణ..అనాధ శవాలదహన సంస్కారాలు..పశువుల దొడ్ల ఏర్పాటు..ధర్మ శాలలు..అతిథి గృహాల నిర్మాణము..నిర్వహణ..పంచాయతీ భవనాల నిర్మాణము..మరమ్మతులు..పంచాయతీ రోడ్లు..కలవాట్లు నిర్వహణ.. మురుగుకాలువల నిర్మాణం..మరమ్మతులు..వీధులు శుభ్రం చేయించడం..వీధి దీపాలు ఏర్పాటు చేయడం వంటి నిర్వహణ గ్రామస్థాయి గ్రంథాలయాల ఏర్పాటు.. వ్యవసాయ విధానాల మెరుగుపై ప్రచార కార్యక్రమాల నిర్వహణ..సహకార వ్యవసాయాన్ని ప్రోత్సహించడం..జాతరలు నిర్వహణ..ప్రకృతి వైపరీత్యాల లో సహాయం..కుల-మత విచక్షణ లేకుండా జీవనం గడిపేలా గ్రామస్తులను ప్రోత్సహించడం.

### సర్పంచుల అధికారాలు ఇవే..

ప్రజా ప్రయోజనాలు దృశ్య గ్రామాలలో ఏ పనైనా వెంటనే చేపట్టే అధికారం స ర్పంచ్ లకు ఉంటుంది.గ్రామ పంచాయతీల నిర్వహణ అధికారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి.అయితే గ్రామ పంచాయితీ దస్త్రాలు పరిశీలన..త నిఖీ అధికారం..గ్రామ పరిధికి సంబంధించిన ఏ సమాచారైన తెప్పించుకోవ చ్చు.ఈవో..గ్రామపంచాయతీ కార్యదర్శి..తదితర సిబ్బంది కార్యకలాపాలపై సర్పంచ్ అజమాయిషి ఖాళీ అయిన..ఉప సర్పంచ్ ఎన్నికలను నిర్వహించే బాధ్యత కూడా సర్పంచ్ కే ఉంటుంది.గ్రామపంచాయతీ నిధులు..డ్రా..పారి శుద్ధ్య పనులు కేటాయింపు..మైనర్ గ్రామపంచాయతీలో రూ. 1 లక్ష..మేజర్ గ్రామపంచాయతీలో రూ. 2 లక్షలు విలువైన పనులకు పాలనాపరమైన అను మతులు మంజూరు చేయవచ్చు..ఇవే సర్పంచుల విధి విధానాలు..కొందరి వాగ్దానాలు సర్పంచులు చేయలేని..వాగ్దానాలు కూడా ఇస్తున్నారు.ఇచ్చిన వాగ్దానాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు.

## కష్టాల్లో ఉన్న ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్న గొప్ప వ్యక్తి సీఎం చంద్రబాబు

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపిన బాధితులు. 18 నెలల కూటమిపాలనలో గుడివాడలో రికార్డు స్థాయిలో రూ.3.41 కోట్ల చెక్కులు అందించాం



గుడివాడ, డిసెంబర్ 08 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూనే కష్టాల్లో ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న గొప్ప వ్యక్తి సీఎం చంద్రబాబు నాయుడు అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు.సమర్థుడైన నాయకుడు ఉంటే రాష్ట్రం ఎలా ఉంటుందనడానికి ఆయన పాలనే నిదర్శనం అన్నారు.స్థానిక ప్రజా వేదిక (టిడిపి) కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 20 బాధిత కుటుంబాలకు మంజూరైన రూ.10.05 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూటమినేతలతో కలిసి ఎమ్మెల్యే రాము బాధితులకు అందజేశారు. చెక్కుల అందుకున్న బాధిత కుటుంబాలను ఆత్మీయంగా పలకరించిన ఎమ్మెల్యే రాము... ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారం వలనే చెక్కులు వచ్చాయని వారికి చెప్పారు.

అనంతరం బాధితులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వ 18 నెలల పాలనలో గుడివాడ నియోజకవర్గం లో రికార్డు స్థాయిలో రూ.3.41 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశామన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరించడంలో సీఎం చంద్రబాబు రాజీలేకుండా పనిచేస్తున్నారని కొనియాడారు. ఒకవైపు పరిశ్రమలు తీసుకొస్తూ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూనే మరోవైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారన్నారు. ప్రజల మంచి అవిశ్రాంతంగా కష్టపడుతున్న సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు పంర్రాజు సాంబయ్య, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, ముల్లపూడి రమేష్ చౌదరి,కర్రె వెంకటగిరి, పొట్లూరి కృష్ణారావు, పోలాసి ఉమయ్య, కంచర్ల సుధాకర్, రామిదేని వేణుబాబు, నిమ్మగడ్డ సత్యసాయి, గోకవరపు సునీల్, ఏసు పాదం, సింగాల రాధాకృష్ణ, బొంబాయి శ్రీను, జనసేన నాయకులు సందు పవన్, కొదమల గంగాధర్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## మావోయిస్టు అగ్రనేత రు.కోటి రివార్డు కలిగిన రామ్ ధేర్ లొంగుబాటు

### మరో 11మంది మావోయిస్టులు కూడా, వీరిలో డివిజన్ ఏరియా కమిటీ సభ్యులు

హైదరాబాద్ , నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో భద్రతా బలగాల 'ఆపరేషన్ కగార్' కొనసాగుతూనే ఉంది. మావోయిస్టుల కోసం చత్తీస్గఢ్, తెలంగాణ, మధ్యప్ర దేశ్, ఒడిశా రాష్ట్రాల్లోని దండకారణ్యాలను జల్లెడ పడుతున్నారు. ఈ క్రమంలో అగ్రనేతల ఎన్కౌంటర్లు, సెంట్రల్ కమిటీ సభ్యులతో పాటు మరి కొంతమంది కీలక నేతల లొంగుబాట్లు మావోయిస్టు పార్టీని సోమవారం బలహీనం చేస్తూనే ఉన్నాయి. ఈ తరుణంలో సోమవారం మావోయిస్టు పార్టీ మరో సెంట్రల్ కమిటీ సభ్యుడు, మహారాష్ట్ర-మధ్యప్రదేశ్ చత్తీస్గడ్ రాష్ట్ర కమిటీ ఇన్చార్జ్ రామ్ దేర్ మజ్జీ లొంగిపోయారు. చత్తీస్ గడ్ లోని బైరాగఢ్ జిల్లా కర్కట్టానా పరిధిలోని కుస్తీ గ్రామం లో రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి ఎదుట రామ్ దేర్ తో పాటు మరో 11 మంది మావోయిస్టులు. సరెండర్ అయ్యారు. ఈ సందర్భంగా వారి ఆయు దాలను సీఎంకు అప్పగించారు. లొంగిపోయిన రామ్ దేర్ మజ్జితో పాటు డివిజన్ కమిటీ సభ్యులు చందు ఉసేండి, లలిత, జానకీ, ప్రేమ్, ఏరియా కమిటీ సభ్యులు రామ్సింగ్ దాదా, సుకేశ్ పొట్టం, ప్లాటూన్ పార్టీ మెంబర్లు లక్ష్మి, శీల, సాగర్, కవిత, యోగిత ఉన్నారు. ఈ మేరకు మూడు ఏకే-47 గన్స్, మూడు ఇన్సాస్, రెండు ఎస్ఎల్ఆర్ గన్స్, రెండు 303 రైఫిళ్లు, కార్బైన్లు అప్పగించారు. రామ్ దేర్ పై రూ.కోటి కి పైగా రివార్డ్ ఉంది. అతడు అనేక ప్రధాన మావోయిస్టు దాడుల్లో పాల్గొన్నారు.

### సాధారణ సభ్యుడి నుంచి సీసీ మెంబర్..

1990లో మావోయిస్టు పార్టీలో సాధారణ సభ్యుడిగా చేరిన రామ్ దేర్ మజ్జి అనతి కాలంలోనే కీలక నేతగా ఎదిగారు. కేంద్ర కమిటీ సభ్యుడు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హిడ్మా తర్వాత వచ్చిన ఆదివాసీ నేత రామ్ దేర్ కావడం విశేషం. కాగా మహారాష్ట్ర-మధ్యప్రదేశ్- ఛత్తీస్గఢ్ (ఎంఎంసీ) స్పెషల్ జోనల్ కమిటీ కార్యకలాపాలు పోలీసు లకు నిరంతరం ముప్పుగా ఉండేది. తాజాగా ఆ బృందం కూడా సరెండర్ అవ్వడంతో ఎంఎంసీ జోన్లో దాదాపు మావోయిస్టు పార్టీ కనుమరుగైన ట్లేనని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు.



## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ ప్రతినిధులతో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గోడౌన్ లోపలి గోడలపై క్రాక్ లను చూసి, వర్షపు నీటికి చెమ్మ రాకుండా, తడి లేకుండా ఉండే విధంగా చూడాలని వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈవిఎంల భద్రత ముఖ్యమైనదని తెలిపారు. అలారం, ఫైర్ సేఫ్టీ పరికరాలు పరిశీలించారు. సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ సిబ్బందికి తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఏ ఇ లలిత, ఎన్నికల డిటి అన్సారీ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి కోడిరెక్కఉమాశంకర్, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, అధికారులు, తదితరులు ఉన్నారు.









## అమరవీరుల సంస్మరణ సభకు తరలిరండి



కూనవరం:- డిసెంబర్ 8: (నేటి శుభోదయం )ఈ నెల 21న చింతూరు లో జరిగే అమర వీరుల సంస్మరణ సభకు భారీగా తరలిరావాలని సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు.ఈ మేరకు గండి కొత్తగూడెం గ్రామంలో వుయికా కన్నయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెల్లం తమ్మయ్య మాట్లాడుతూ ఈనెల చింతూరులో అమరవీరుల సంస్మరణ సభ కి గ్రామం నుండి అందరూ తరలి రావాలని పిలుపునిచ్చారుఅనంతరం స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ గండి కొత్త గూడెం గ్రామానికి తారు రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ఎన్నో ఏళ్లుగా అనేక మార్లు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని అయినా ఫలితం లేదని ఇప్పటికైనా రోడ్డు మంజూరు చేయాలని అన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు మేకల నాగేశ్వరావు, మడకం నాగమణి,బాబు బొర్రయ్య, పోడియం రామారావు,శాఖ కార్యదర్శి తొండ లక్ష్మణ్ శాఖ సభ్యులు పాల్గొన్నారు

## రాజానగరం మండలంలో పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ శ్రీమతి వెంకటలక్ష్మి దంపతులు...





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలానికి చెందిన పలువురికి రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సిఫార్సుతో మంజూరు అయిన సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను రాజానగరం శాసనసభ్యుల వారి కార్యాలయంలో చక్రద్వరబంధం గ్రామంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి పలు కుటుంబాలకు అందజేసారు. చక్రాద్వారబంధం గ్రామానికి చెందిన గీసాల రామారావుకి రూ.57,786/- లు, పితాని రాంబాబుకి రూ. 50,000/- లు, భుశంశెట్టి జానకికి రూ. 42,205/- లు, ఏవూరి శ్రీనివాస్కి రూ. 51,051/- ల చెక్కులను అందచేసారు. అలాగే ఇంకా పలు గ్రామాలలో బాధితులకు మంజూరైన చెక్కులను శ్రీమతి వెంకటలక్ష్మి ఆయా కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వికారాబాద్ జిల్లా లో మొదటి విడత ఎన్నికల సందర్బంగా ఎనిమిది మండలాల లో ఎం పి డి ఓ ల కార్యాలయాలలో పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు



నేటి శుభోదయ వికారాబాద్ 08డిసెంబర్ : వికారాబాద్ జిల్లా లో మొదటి విడత ఎన్నికల సందర్భంగా ఎనిమిది మండలాల లో ఎం పి డి ఓ ల కార్యాలయాలలో పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మొదటి విడత తాండూర్, బషీరాబాద్, యాలాల్, పెద్దేముల్ కొడంగల్, దౌలతాబాద్, బొంరాస్ పేట్, దుద్యాల మండలాలో తేదీ 8-12-2025 నుండి 9-12-2025 రెండు రోజులు పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు రెండవ విడత కు సంబంధించి 7 మండలాలు వికారాబాద్, ధరూర్, మోమిన్ పేట్, నవాబ్ పేట్, బంట్వారం, మార్పల్లి, కోట్ పల్లి తేదీ 11-12-2025 నుండి 12-12-2025 రెండు రోజులు పోస్టల్ బ్యాలట్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదే విధంగా మూడవ విడత 5 మండలాలకు పరిగి, పూడూర్, కుల్కచర్ల, చౌడాపూర్, దోమ మండలాలకు సంబంధించి 14-12-2025 నుండి 15-12-2025 రెండురోజులు ఆయా మండలాల ఎం పి డి ఓ కార్యాలయాలలో పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ సెంటర్ లు ఏర్పాటు జరుగుతుందని, ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## నవాబ్‌పేట - ఏక్ మామిడి గ్రామ పంచాయతీ అభ్యర్థి

### భారది మంజుల నరేందర్ రెడ్డి పై విశ్వాసం



నేటి శుభోదయ వికారాబాద్ 08డిసెంబర్ : వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట మండలంలో ఉన్న ఏక్ మామిడి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా భారది మంజుల నరేందర్ రెడ్డి పోటీ చేస్తున్నారు. గతంలో ఎప్పటిలానే ఒకే కుటుంబానికి చెందిన అభ్యర్థిని ప్రజలు ఎన్నుకుంటూ వస్తున్నారు కానీ, గ్రామ అభివృద్ధి విషయంలో ప్రత్యేకంగా చెప్పుకోదగిన పురోగతి లేదు. ఈ సారిగా కొత్త ఆలోచనలతో, నూతన దృష్టికోణంతో గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని మంజుల నరేందర్ రెడ్డి పోటీకి దిగారు. అభివృద్ధి ప్రణాళికలు, పారదర్శక పాలన, మౌలిక సదుపాయాల కల్పన, యువత కోసం అవకాశాలు వంటి అంశాలపై స్పష్టమైన దృష్టితో ముందుకు సాగుతున్నారు.

**ఆత్మవిశ్వాసం:**

అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ధైర్యం గా తట్టుకుని పోటీలో ముందుకు సాగుతున్న మంజుల గారు గ్రామానికి కావాల్సిన నిధులు, పథకాలు తీసుకురావడంలో మంజుల గారు ముందుండే అవకాశం ఉంది. ప్రజల మద్దతుతో ఆమె విజయం సాధిస్తే, గ్రామ అభివృద్ధికి ఒక తిరుగులేని మార్గం ప్రారంభమవుతుందనే నమ్మకం ఉంది. అంతే కాకుండా గ్రామంలో ఏ సమస్య లు వచ్చినా నీరు కాలువలు రోడ్లు తాగు నీటి సరఫరా మరియు ప్రతి ఒక్కరి స్వాతంత్రం ను కాపాడుతాను అని ప్రతి ఒక్కరికీ హామీ ఇచ్చారు

## 1064 టోల్ ఫ్రీ నెంబర్ తో అవినీతికి అడ్డుకట్ట

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి

### అవినీతి నిరోధక వారోత్సవాల సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అవినీతి నిరోధక వారోత్సవాలను పురస్కరించుకొని పోస్టర్ లను, అవినీతి నిర్మూలన నినాదంతో కూడిన క్యూ ఆర్ కోడ్‌పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఉద్యోగులు,అధికారులు తమ విధి నిర్వహణలో జవాబుదారితనంతో ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు అని, ఆ హక్కును లంచంతో కొనవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి ఏ పని కోసం ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసిబి డిఎస్పి వై. రమేష్, సీఐ బి. బాలాజీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్

### ఎస్సై రామారావు



వైరా నేటి శుభోదయ: వైరా మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగాడిసెంబర్ 11వ తారీఖునజరిగే ఎన్నికల నేపథ్యంలో పరిధిలోని మద్యంవిక్రయాలను నిలిపివేయాలని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 11 న జరిగే మొదటి విడత ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 9 వ తేదీ సాయంత్రం 5:00 గంటల నుండి డిసెంబర్ 11న ఎన్నికలు ముగిసి, ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడించే వరకు ,వైరామద్యం దుకాణాలతో పాటు పై తేదీలలో ఆయా మండలాల్లో వైన్ షాపులు, బార్లు మూసివేయాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ రామారావు ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలలో భాగంగా మూసివేయాలని ఆయన సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలని ఆ ప్రకటనలో కోరారు.

# కష్టాలు వచ్చినా ధైర్యం కోల్పోవద్దు

## ఆత్మహత్యలు సమస్యను కాదు, కుటుంబాలను కూలగొడతాయి

### - ఇంద్రపాల భవాని

మేడ్చెల్ కలెక్టరేట్.డిసెంబర్ 8:**(నేటి శుభోదయ):** రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎంత తీవ్రంగా ఉన్నా ఆత్మహత్యలను సమస్య పరిష్కార మార్గంగా చూడకూడదని, ధైర్యం కోల్పోకుండా సంఘటితంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని తెలంగాణ రైతు పరిరక్షణ సమితి అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన 'ప్రతి సోమవారం - రైతు అన్నదానం' కార్యక్రమం ఆరవ విడతలో ఆమె పాల్గొని ప్రసంగించారు. సుమారు 100 మంది మహిళలు, వికలాంగులు, వృద్ధులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఇంద్రపాల భవాని మాట్లాడుతూ, ఇటీవల అకాల వర్షాలు, తుఫానులు, నకిలీ విత్తనాలు, సరైన మద్దతు ధర లేకపోవడం వల్ల రైతులు భారీ నష్టాలను భరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో దళారుల వలలో చిక్కుకుని అధిక వడ్డీ రుణాలు తెచ్చుకుని, వాటిని తీర్చలేని పరిస్థితి తలెత్తడంతో చాలా మంది రైతులు మనస్తాపానికి గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. "కుటుంబానికి ఆధారం అయిన రైతు మరణిస్తే ఒక్క ఇంటిని కాదు, భవిష్యత్తులను కూడా బజార్న



పడేస్తుంది. కాబట్టి జీవన సమస్యలకు బలవద్దు, కలసికట్టుగా పోరాడుదాం" అని ఆమె రైతులకు పిలుపునిచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడానికి తెలంగాణ రైతు పరిరక్షణ సమితి సిద్ధంగా ఉందని తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాల్లో రాష్ట్రంలో సుమారు 500 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడడం బాధాకరమని, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని భవాని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాల రాకను అడ్డుకోవడం, రైతులకు ఎరువులను సకాలంలో అందించడం, పంటకు న్యాయమైన మద్దతు ధర కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు. "రైతు సమస్యలను అర్థం చేసుకుని



పరిష్కారం చూపడమే పాలన. రైతును కాపాడితేనే దేశం నిలుస్తుంది" అని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు దావత్ అరుణ్ కుమార్, కోశాధికారి చిక్కుడు నరసింహ, సహాయ కార్యదర్శి ఎం.డి. రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనే మా లక్ష్యం

### టిడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి, పత్రికకు అనుబంధ సంఘం కాదు

### గత రాష్ట్ర, జిల్లా కమిటీలన్నీ రద్దు

### త్వరలో నూతన రాష్ట్ర, జిల్లా కమిటీల ఏర్పాటు

### వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య

ఖమ్మం, నేటి శుభోదయ ::: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు సాధించేవరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాడుతుందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మంలోని కోణార్క్ హెూటల్‌లో సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో



నిర్వహించిన టిడబ్ల్యూజేఎఫ్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సంఘం పనిచేస్తుందని తెలిపారు. టిడబ్ల్యూజేఎఫ్ పట్ల కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మామిడి సోమయ్య తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులను అయోమయానికి గురి చేసేందుకు, సంఘాన్ని తమది అన్నట్లుగా చేస్తూ జరుగుతున్న ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్‌లోని వ్యవస్థాపక సభ్యులు, అన్ని జిల్లాలు తిరుగుతూ సంఘ బలోపేతానికి ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో కూడా సంఘాన్ని బలోపేతం చేయడానికి త్వరలో జిల్లా మహాసభ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో



రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి టిడబ్ల్యూజేఎఫ్ సిద్ధమవుతుందని హెచ్చరించారు. జర్నలిస్టుల పక్షాన నిలబడి సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఐఎఫ్‌డబ్ల్యుజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఐఎఫ్‌డబ్ల్యుజే నిరంతరం పోరాడుతోందని అన్నారు. జర్నలిస్టుల కోసం ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ తీసుకుంటున్న ప్రతి నిర్ణయం పూర్తిగా జర్నలిస్టుల సంక్షేమం కోసమేనని మామిడి సోమయ్య మరోసారి స్పష్టం చేశారు. ఎలాంటి రాజకీయ పార్టీ ప్రభావం లేకుండా, పూర్తిస్థాయి స్వతంత్రతతో టిడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తోందని చెప్పారు. గతంలో కొందరు సంఘం పేరును దుర్వినియోగం చేసి వ్యక్తిగత ప్రయోజనాలు పొందేందుకు యత్నించారని విమర్శించారు. ఇకపై అలాంటి వాటికి తావులేకుండా క్రమశిక్షణాత్మక విధానాలతో సంఘాన్ని ముందుకు తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంతో పాటు ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, వేతన భద్రత, వృద్ధాప్య పెన్షన్, అక్రెడిటేషన్ విధానాల్లో పారదర్శకత వంటి అంశాలపై కూడా ప్రభుత్వ స్థాయిలో సమగ్ర పోరాటం చేపడతామని తెలిపారు. ఈ సమస్యలన్నింటిపై త్వరలో ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించడంతో పాటు వివిధ దశల్లో ఉద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లా జర్నలిస్టులు సంఘ పునర్నిర్మాణంలో చురుకుగా పాల్గొని బలమైన కమిటీ నిర్మాణానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న జిల్లా కమిటీల్లో యువ జర్నలిస్టులకు సముచిత ప్రాధాన్యం ఇస్తామని, అనుభవజ్ఞులైన సీనియర్ జర్నలిస్టుల సలహాలు, మార్గదర్శకత్వంతోనే సంఘాన్ని ముందుకు నడిపిస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల సాధన కోసం చిన్న పెద్ద పత్రికలతో పాటు అందరూ జర్నలిస్టులు తమతో



కలిసి రావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సమావేశానికి హాజరైన జర్నలిస్టులు టిడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ లక్ష్యాలను స్వాగతిస్తూ పూర్తి మద్దతు ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి



సంఘం తీసుకునే ప్రతి పోరాటంలో భాగస్వాములుగా ఉంటామని స్పష్టం చేశారు. సమావేశం చివర్లో సమిష్టి ఉద్యమంతోనే జర్నలిస్టుల హక్కులను సాధించగలమని నినాదాలు చేస్తూ సమావేశాన్ని ముగించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు అడ్‌హాక్ కమిటీని ప్రకటించారు. ఖమ్మం జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్‌గా టీ. సంతోష్ చక్రవర్తి, కో-కన్వీనర్లుగా అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, నానబాల రామకృష్ణ, వందనపు సామ్రాట్‌లను రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఇప్పటివరకు ఉన్న టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జిల్లా కమిటీలన్నీ రద్దు చేసినట్లు, త్వరలో కొత్త రాష్ట్ర కమిటీతో పాటు అన్ని జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, జి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి. గోపాల్, పాల్వాయి జానయ్య, రఘురాం, సాదిక్ పాషా, న్యాయ సలహాదారులు పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా తేళ్లపుట్ట చందు






వైరా నేటి శుభోదయ: గాంధారిలో జాతీయ స్థాయిలో నిర్వహించిన తెలుగు ఆర్ట్ ఫోటోగ్రఫీ మరియు ఫోటోగ్రఫీ సొసైటీ వారు నిర్వహించిన పోటీల్లోఉత్తమ ఫోటో గ్రాఫర్ గా అవార్డ్ పొందారు తెలంగాణ ఫోటోగ్రఫీ అకాడమీ అనుబంధంతో డిసెంబర్ 06.07వ తేదీలలో ఉమ్మడి నిజామాబాదు జిల్లా గాంధారి లో జరిగిన జాతీయస్థాయి ఫోటోగ్రఫీ వర్కుషాప్ లో టీపీఎస్ సిల్వర్ అవార్డు వైరా మండల ఫోటో గ్రాఫర్ తెళ్ళపుట్ట చెందు అందుకోవడం పట్ల,వర్కుషాప్ లో బహుమతి పొందడం చాలా సంతోషంగా ఉంది అని వైరా ఫోటో గ్రాఫర్ లు అన్నారు, ఈ కార్యక్రమనికి మెంటార్స్ గా భార్గవ్ హోర్గే,సునీల్ వ్యవహారిచడం జరిగింది ఆర్గనైజర్స్ కుమారస్వామి రామకృష్ణ మరియు ఫోటోగ్రఫీ మిత్రులు అభినందనలు తెలియజేశారు

## జూపెడ గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి

### వనవాసం నరేందర్ రెడ్డి గెలుపుకై విస్తృత ప్రచారం




తిరుమలయపాలెం మండలం: డిసెంబర్ 8( నేటి శుభోదయ): జూపెడ గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వనవాసం నరేందర్ రెడ్డి గెలుపుకై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని ఇందిరమ్మ ఇండ్లు, రాష్ట్రంలోని ప్రజలందరికీ సన్న బియ్యం ఇస్తున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు. 500 కే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డులు చిన్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. గత పదిన్లుగా రేషన్ కార్డులు లేక ప్రజలంతా ఎంతో ఇబ్బందులు పడ్డారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాకు 500 బోనస్ అందించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ, మహిళలందరికీ పెద్ద పీఠ వేసిన ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. గ్రామంలోని వనవాసం నరేందర్ రెడ్డి ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ సమస్య ఉన్న దగ్గరుండి సమస్యలు తీర్చే అటువంటి గొప్ప మనసున్న వ్యక్తికి గ్రామంలోని ప్రజలందరూ వనవాసం నరేందర్ రెడ్డికీ మీ యొక్క అమూల్యమైన ఓటును" కత్తెర గుర్తు"పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలందరూ గత 20 సంవత్సరాల నుండి గ్రామంలోని ఎలాంటి కార్యక్రమాలు జరిగిన ముందుండి మీకు సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి నాకు మీ యొక్క అమూల్యమైన ఓటుని" కత్తెర గుర్తు"పై వేసి గెలిపించాలని కోరుకుంటున్నాను.

## భైరవునిపల్లి గ్రామంలో... అందరివాడులా ముందుకు సాగుతూ..

### సాయం చేయడమే కానీ చేయి సాపని గుణం

### ఇళ్ల స్థలాల కోసం సాగు భూమినిచ్చిన (దుబ్బచేను) ధర్మ గుణం

### గెలుపు బాటలో లక్ష్మణరావు



నేలకొండపల్లి, నేటి శుభోదయ : అక్కడ మొదటి సారి ఎన్నికల్లో పోటీ చేయడం.. ఐనా... చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో అందరివాడులా ముందుకు సాగుతూ... ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్నాడు. సిపిఐ, టిడిపి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి గుండపునేని లక్ష్మణరావు ... మంచితనం, కలుపుగోలుతనం, నిరంతరం అన్ని వర్గాల ప్రజలతో ఆయనకున్న సత్సంబంధాలు.. ఆయన ను గెలుపు గుర్రం ఎక్కించేందుకు దోహదపడతాయనే విషయంపై సర్వత్రా చర్చ జరుగుతుంది... ఊర్లోని పేదప్రజల ఇళ్ల స్థలాల కోసం సాగుభూమిని (దుబ్బచేను) ఇచ్చిన కుంటుం.. సాయం ఆపద అని వస్తే సాయం చేయడమే కాని చేయి సాసని గుణవంతుడు.. మృదు స్వభావిగా... సౌమ్యుడిగా ఉన్నత వర్గాలతో సత్సంబంధాలు..కలిగిన గుండపునేని లక్ష్మణరావు వైపే ఓటర్లు మొగ్గు చూపుతున్నారని విషయంపై వార్తలు వినిపిస్తున్నాయి... ప్రస్తుతం ఓటర్లు నాటి రోజు లాగా లేరని... మంచి నూతన ఆలోచనలకు శ్రీకారం చుట్టారని.. 1650 ఓట్లు గల పంచాయతీలో... వివాదరహితుడిగా.. పేరున్న లక్ష్మణరావు కు అన్ని వర్గాల ప్రజలు ఆ గ్రామంలో బ్రహ్మరథం పడుతున్నారనే విషయంపై వార్తలు వినిపిస్తున్నాయి.. ఆయన గెలుపే పరమావిదిగా నాయకులు, కార్యకర్తలు పనిచేస్తుండటం...అదేవిధంగా పెద్దల ఆశీర్వాదం కూడా లక్ష్మణరావు కు ఉండటంతో.. గెలుపు అవకాశాలు ఆయనకే మెండుగా ఉంటాయంటూ ప్రచారం జరుగుతుంది.. అంతేకాకుండా అన్ని వర్గాల ప్రజలు ఆయనకు అండగా ఉన్నారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి... పార్టీలకు అతీతంగా సౌమ్యుడిగా... పేరు తెచ్చుకున్న గుండపునేని లక్ష్మణరావు విషయం లో... గ్రామస్తులు ఏకతాటిపై నిర్ణయం తీసుకుంటారని... మంచి పేరు గల సౌమ్యుడికే గ్రామ పీఠం కట్టబెడతారనే విషయంపై గ్రామస్తుల్లో మండల స్థాయిలో కూడా చర్చ జరుగుతుంది.

## ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు మూడు నెలలుగా వేతనాలు లేవు...

**తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ**

**మా కుటుంబాలు ఎలా బ్రతకాలి పండుగ పూట కూడా పస్తులే**

**కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాలను ఎలా మారుస్తారు**

**వెంటనే మూడు నెలల - బకాయి వేతనాలు చెల్లించాలి**

**లేదంటే నిరవధిక సమ్మెకు సిద్ధంగా ఉన్నాం జె ఏ సి పిలుపు**



నేటి శుభోదయ ప్రతినిధి 08 డిసెంబర్ : రాష్ట్రంలో వర్క్ చేస్తున్నా ఎన్ హెచ్ ఎం ఎంప్లాయిస్ కి గత మూడు నెలలుగా సక్రమంగా జీతాలు లేకపోవడం వల్ల కుటుంబ పోషణ అనేది దయనీయంగా మారింది దానివల్ల మనోవేదనకు గురై చాలా ఇబ్బంది పడుతున్నారు. అలాగే ఎన్ హెచ్ ఎం ఎంప్లాయిస్ కి ఎన్నో విధాల సమస్యలు ఉన్నప్పటికీ ఎలాంటి పరిష్కారం దొరకపోవడం వల్ల జీతాలు కూడా సక్రమంగా లేకపోవడం వల్ల మా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాధికారులను అలాగే మినిస్టర్లను ఎన్నో సార్లు కలవడం జరిగింది . ఎలాంటి పరిష్కారం దొరకపోవడం వల్ల ఇప్పటికే ఆన్లైన్ సేవలు అనేది బంద్చేయడం జరిగింది . మేము ఇలాంటి కష్టం లో ఉన్నా కూడా ప్రజా ఆరోగ్యమే మా భాగ్యమని ఆశిస్తూ ప్రజలకు అందించే సేవలు మాత్రం ఆపివేయలేదు సో దయచేసి ఇప్పటికైనా రాష్ట్రంలో పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం ఎంప్లాయిస్ 17వేల పైచిలుకు అందరికీ కూడా న్యాయం చేయాలని మమ్మల్ని దృష్టిలో పెట్టుకోవాలని గవర్నమెంట్ ని వేడుకుంటున్నాము తక్షణమే మూడు నెలల జీతం పెండింగ్ ఏరియర్స్ విడుదల చేయాలని కోరుకుంటున్నాము





# మీభవిష్యత్తు మీచేతుల్లో!...

**నోటిఫికేషన్ విడుదలైంది!...**

**దేశరక్షణలోభాగస్వామ్యం,కండి!... -ఎస్సై సంతోష్ కుమార్...**



వి.ఆర్.పురం,డిసెంబర్8(నేటి శుభోదయ ప్రతినిధి): మీభవిష్యత్తు మీచేతుల్లో ఉందని ఎస్.ఎస్.సి,"జి.డి" కానిస్టేబుల్ ఉద్యోగ అవకాశాలు కోసం 2025 నోటిఫికేషన్!25487,పోస్టర్ తో విడుదల చేశారని వరరామచంద్రాపురం ఎస్సై సంతోష్ కుమార్,నిరుద్యోగ యువతకు, మీడియా ద్వారా తెలియజేశారు.సోమవారం ఎస్సై సంతోష్ కుమార్, మాట్లాడుతూ!ఈ నెల 31వరకు ఆశక్తి గలిగిన స్త్రీలు, పురుషులు,ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని,దేశరక్షణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. సదరు అభ్యర్థులకు నోటిఫికేషన్లపై ఎటువంటి సందేహాలు ఉన్నా!వెంటనే వరరామచంద్రాపురం, పోలీస్ స్టేషన్ కు వస్తే,పూర్తి స్థాయిలో సందేహాలు తీర్చి,మీకు(అభ్యర్థులకు)తగిన విధంగా గైడ్ చేస్తామని,చెప్పారు. సందేహాలు నివృత్తిచేసి మీకు అన్నీ విధాలుగా తోడ్పాటు అందిస్తామని సూచించారు.

## కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో నిర్వహణ కమిటీ అవక తవకలు..



నేటి వాస్తవాలు శేరి లింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి : మియాపూర్ డివిజన్ పరిధిలోని బస్ బాడీ వద్ద గల కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో నిర్వహణ కమిటీ సభ్యులు చైర్మన్ లు ఏక చత్రాధి పత్యం చేస్తున్న తీరు గర్హనీయం అని ఆలయ కమిటీ సభ్యులు జనరల్ సెక్రటరీ సంతోష్ రెడ్డి, శ్రావణ్ నాయుడు, గోపాల్ లు సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. హెచ్. సి.యూ లో కనక దుర్గ అమ్మ వారి విగ్రహంను తీసుకొని వచ్చి జ్ఞానేంద్ర సరస్వతి , భార్య, మాణిక్ రావు తోడై క్రింది కట్ట చెరువు మియాపూర్ లో స్థలంలో ఈ కనకదుర్గ ఆలయాన్ని స్థాపించి స్వయంగా సొంత డబ్బులతో ఆలయాన్ని అభివృద్ధి చేసారు, 2015 లో మాతాజీ మరణించడంతో డాక్టర్ 2019లో ఆలయ కమిటీ రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. ఇప్పుడు కనకదుర్గ ఆలయంలో రాచమల్ల కృష్ణ గౌడ్ ,ఏకాంత గౌడ్, మేం పాత వారమని లోకల్ వాళ్ళమని సందీప్ పూజారి నీ పూజలు చేయకుండా పూజారి పై అక్రమకేసులు పెట్టించి ఆ పూజారిని పూజలు చేయనీయకుండా స్టే తెచ్చి పూజలు చేయనీయకుండా బయటికి వెళ్ళగొట్టి వేరే పూజారి నియమించి అక్కడికి వచ్చిన భక్తుల దగ్గర నుంచి విరాళాలను వారే తీసుకుంటూ ఆలయానికి వచ్చిన భక్తులు ఇచ్చిన బియ్యాన్ని కూడా బయట అమ్ముతున్నారని భక్తులు డొనేట్ చేసిన వస్తువులకు కూడా వారి పేరున శిలాఫలకాల వేయించుకున్నారు అని తెలిపారు. ఆలయం లో సందీప్ పూజారి పై అక్రమకేసులు పెట్టి వెళ్లగొట్టేసి అమ్మ వారి నగలను, అబరణాలను అమ్మవారి బంగారు పుస్తెల తాడు, కాళ్ళ పట్టీలు మాయం చేసారు అని ఆరోపించారు. సందీప్ పంతులు ఉన్నప్పుడు ఉన్న అమ్మ వారి నగలు ఇప్పుడు లేవు ఏమైంది అని అడుగుతే లేవు అని సమాధానం చెపుతున్నరు మొత్తం 25 లక్షల రూపాయల స్కాం జరిగింది అని, ఆలయానికి మాత్రం ఏమీ అభివృద్ధి చేసింది లేదు ఇప్పుడు ఆలయం నిర్వహణలో , అక్రమాలు,అవకతవకలు జరుగుతున్నాయని ఆలయ విరాళాలు, జమ ఖర్చులు, ప్రతీ నెల ఒక కమిటీ సర్వ సభ్య సమావేశం ను కూడా నిర్వహించకుండా పైగా ఎవరికి వారే కమిటీ సభ్యుల మైన మాకు సమాచారం లేకుండా కమిటీ సభ్యుల నియామకం పేరుతో దౌర్జన్యం గా మా పై తప్పుడు కేసులు పెట్టి రాజకీయ అండతో భయ బ్రాంతులకు గురి చేస్తూ విపరీతమైన ఒత్తిడి చేస్తున్నారని, ఆలయ అర్చకులు సందీప్ మాట్లాడుతూ ఆలయంలో అమ్మ వారికి సాంప్రదాయ పూజలు నిర్వహిస్తారు కానీ మా పై క్షుద్ర పూజలు చేస్తున్నాము అని దుష్ప్రచారం చేస్తూ వస్తున్నారని వారి చర్యల తో మాకు ప్రాణహాని ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ఎలాంటి అలజడులు లేకుండా ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణనే లక్ష్యం

**జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐ.పి.ఎస్**

నేటి శుభోదయ వికారాబాద్ 08డిసెంబర్ : పంచాయతీ ఎన్నికల దృష్ట్యా, ప్రజల్లో భద్రతా భావాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో, బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా,ఐ.పి.ఎస్ గారు స్వయంగా నాయకత్వం వహించారు. ఈ మార్చ్‌లో పోలీసు బలగాలు, క్విక్ రియాక్షన్ టీమ్‌లు , మరియు ఇతర భద్రతా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా గారు మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా, శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ప్రధాన ఉద్దేశం ప్రజలలో ధైర్యాన్ని నింపి, చట్టాన్ని ఉల్లంఘించాలని చూసే అసాంఘిక శక్తులకు, రౌడీషీటర్లకు బలమైన హెచ్చరిక పంపడమేనని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యంగా సున్నితమైన మరియు అతి-సున్నితమైన గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేసిందని ఎస్పీ గారు హామీ ఇచ్చారు. ఎస్పీ గారు ప్రజలకు కీలక సూచనలు చేస్తూ, ముఖ్యంగా క్రిటికల్ గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా, ఇతరులను భయపెట్టేందుకు ప్రయత్నించినా, లేదా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. గ్రామాలలో శాంతిభద్రతలను కాపాడడంలో కేవలం పోలీసుల పాత్రే కాక, ప్రజల సహకారం కూడా ఎంతో ముఖ్యమని ఎస్పీ గారు తెలిపినారు. పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, అండగా ఉంటుందని, ప్రజలు నిర్భయంగా ఓటు వేయడానికి అవసరమైన అన్ని రక్షణ చర్యలు తీసుకుంటామని ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా గారు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు బి. రాములు నాయక్ గారు, తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య గారు, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



# పరిశ్రమలు ఆర్థిక వ్యవస్థను బలంగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**జిల్లాలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యాచరణ**

**గ్రానైట్ రంగం నిలబడితే వేల కుటుంబాలకు జీవనోపాధి**

**గ్రానైట్ పరిశ్రమల యాజమాన్యం వాతావరణం కాలుష్యం నివారణ జాగ్రతలు చేపట్టాలి**

**ఖమ్మం ఇండస్ట్రియల్ కాలనీలోని గ్రానైట్ యూనిట్లను సందర్శించి సమస్యలు పరిశీలించి, అవసరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: గ్రానైట్ రంగం నిలబడితే వేల కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందని, త్వరలోనే పరిశ్రమ



ప్రతినిధులతో విస్తృత సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం స్థానిక ఖానాపురం లోని




ఇండస్ట్రియల్ కాలనీ గ్రానైట్ పారిశ్రామిక ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించి పరిశ్రమల స్థితిగతులను, పరిస్థితులను క్షేత్రస్థాయిలో తిరుగుతూ పరిశీలించారు. పలు గ్రానైట్ యూనిట్లలో జరుగుతున్న ఉత్పత్తి, ప్రాసెసింగ్ పనులపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



యూనిట్ నిర్వాహకులు, పారిశ్రామిక వేత్తలు, కార్మికులతో కలెక్టర్ సంభాషిస్తూ పరిశ్రమ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను ఆరా తీశారు. విద్యుత్ ఛార్జీలు, ఎగుమతి సమస్యలు, మార్కెట్ డిమాండ్ తగ్గుదల, ముడి సామగ్రి రవాణా వ్యయాల పెరుగుదల వంటి పలు అంశాలపై కలెక్టర్ వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ఉన్న గ్రానైట్ పరిశ్రమకు పునరుద్ధరణ మార్గాలు చూపించే దిశగా ప్రభుత్వం తరుపున అభివృద్ధికి ముందడుగు వేస్తున్నామన్నారు. పరిశ్రమల విస్తరింపు, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ, మౌళిక సదుపాయాలు, భద్రతా చర్యలను అవసరమైన సహకారం అందించడానికి జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. పరిశ్రమల్లో నైపుణ్య అభివృద్ధి, ఉత్పత్తి ప్రమాణాల మెరుగుదల, మార్కెటింగ్ అవకాశాల విస్తరణ వంటి అంశాలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రానైట్ పరిశ్రమ జిల్లాలో వేలాది మంది కుటుంబాల జీవన ఆధారమని, పరిశ్రమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత వరకు పరిష్కారం అందించేందుకు ప్రయత్నిస్తామని





తెలిపారు. పరిశ్రమ బలోపేతం ద్వారా జిల్లాలో ఉపాధి అవకాశాలు పెరిగి స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. ఖమ్మం అభివృద్ధి కోసం గ్రానైట్ పరిశ్రమల పురోగతి అత్యవసరమని, ఈ ప్రాంత యువతకు పారిశ్రామిక అవకాశాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగాన్ని మరింత విస్తరించడానికి ప్రతిష్టాత్మకంగా ప్రణాళికను రూపొందిస్తుందని తెలిపారు. చిన్న స్థాయి పారిశ్రామిక సంస్థలు తమ వ్యాపారాలను ప్రారంభించి, నడిపించేందుకు అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పిస్తూ అనుకూలమైన పారిశ్రామిక వాతావరణాన్ని



ఏర్పాటు చేస్తామని అన్నారు. పరిశ్రమలు ఆర్థిక వ్యవస్థను బలంగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని, గ్రానైట్ యాజమాన్యం వాతావరణం కాలుష్య నివారణకు ఆదేశాలను పాటిస్తూ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా జాగ్రతలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమలు శాఖ జనరల్ మేనేజర్ సీతారాం నాయక్, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, టిజి ఐఐసి డిఈ స్మరత్ చంద్ర, జెఈ శివకుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దారు సైదులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, న్యాయబద్ద ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

**- ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**డి.ఆర్.సి. వద్ద ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలి**

**రిటర్నింగ్ అధికారులు విధులు పకడ్బందీగా నిర్వహించాలి**

**పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎన్నికల నియమావళి ఖచ్చితంగా పాటిస్తూ, స్వేచ్ఛ, న్యాయబద్ద ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణపై అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 11, 14, 17న మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని, రాబోయే 8 రోజులు ముందస్తు ప్రణాళికతో సజావుగా ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు సంబంధిత మండలంలో రిపోర్ట్ చేయని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు రిటర్నింగ్ అధికారులు సకాలంలో హాజరు కావాలని అన్నారు. ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ బృందాలు ఏర్పాటు చేశామని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్దకు సకాలంలో పోలింగ్ బృందాలు చేరుకోవడంతో పాటు సంబంధిత రిటర్నింగ్ అధికారికి రిపోర్ట్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రిజర్వు పోలింగ్ బృందాలు తప్పనిసరిగా విధులకు హాజరయ్యేలా చూడాలని అన్నారు. పోలింగ్ నాడు పూర్తి స్థాయిలో రిజర్వ్ బృందాలు డిఆర్సి లో అందుబాటు లో ఉండాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలు విశాలంగా ఏర్పాటు చేయాలని, అక్కడ సిబ్బంది భోజన ఏర్పాట్లు ప్రత్యేకంగా చేయాలని కలెక్టర్ సూచించారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు పెద్ద వాహనాలు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేయాలని, అక్కడ అవసరమైన టాయిలెట్స్, పోలింగ్ సిబ్బందికి సునాయసంగా తెలిసేలా సైన్ బోర్డ్స్, వాహనాల పార్కింగ్ అవసరమైన స్థలం ఏర్పాటు చేయాలని అన్నారు. 174 పోలింగ్ లోకేషన్ లో 992 పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ఏర్పాట్లు పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు.



పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు, విద్యుత్ సరఫరా, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా చిన్న, చిన్న మరమ్మత్తులు ఉంటే వెంటనే చేయించాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది వారికి ఓటు హక్కు ఉన్న మండల ఎంపిడిఓ కార్యాలయాలకు వెళ్ళి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కోవాలని, ఈ పోస్టల్ బ్యాలెట్ లను సంబంధిత గ్రామాలకు పంపే విధంగా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలు సిద్ధం చేశామని, వీటిని సరైన సమయంలో అందుబాటులో ఉండేలా చూడాలని, వాహనాలు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్సులు, ఇతర సామాగ్రి అవసరమైన మేర అందుబాటులో ఉండేలా మండల స్థాయిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ ఎన్నికలలో ఉల్లంఘనలు జరగకుండా చూడాలని, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి. బృందాలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. స్థానిక పోలీస్ అధికారులతో తహసిల్దార్ సమన్వయం చేసుకుంటూ అవసరమైన చోట అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర బడ్జెట్ మొదటి దశ ఎంపిడిఓ లకు విడుదల చేశామనిఅన్నారు. ఎన్నికల సిబ్బంది టిఎ, డీఏ, భోజన ఖర్చులకు అవసరమైన నిధులు విడుదల చేశామని ఎక్కడ కూడా సిబ్బంది నుంచి ఫిర్యాదు రావడానికి వీలు లేదని, ఎన్నికల సిబ్బందికి నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని అన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఎన్నికల నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఈనెల 10నుంచి 21వరకు టెట్ పరీక్షలు

**కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ**



మచిలీపట్నం డిసెంబర్ 8 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) జిల్లాలోని 3 పరీక్షా కేంద్రాల్లో ఈనెల 10 నుండి 21వ తేదీ వరకు ఏపీ టెట్ పరీక్షలు సజావుగా సమర్థవంతంగా నిర్వహించుటకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ చాంబర్ నుండి టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెనమలూరు లోని అయాన్ డిజిటల్ జోన్ కానూరులోను, పెడన మండలంలోని శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల నందమూరులోను, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలోనూ పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాల్సి ఉందన్నారు. పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మూడు పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలులో ఉండేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు.అన్ని పరీక్షా కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేరుకునే విధంగా కావాల్సినన్ని బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించుటకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్క్వాడ్లుగా నియమించబడిన శాఖాపరమైన అధికారులు పరీక్షా కేంద్రాలను తరచూ తనిఖీ చేసి పరీక్షలు సజావుగా జరిగేలా పర్యవేక్షించాలన్నారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా అంతర్జాలం, విద్యుత్ సౌకర్యం ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా ఎస్పీ కే విద్యాసాగర్ నాయుడు, డిఇఓ జిల్లా విద్యాధికారి పి వి జె రామారావు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, జిల్లా ప్రజా రవాణా అధికారి వెంకటేశ్వర్లు పలువురు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ప్రతి అభ్యర్థి గెలుపు కోసమే పని చేయాలి**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని /మహాదేవ్ పూర్, డిసెంబర్-08, నేటిశుభోదయ: స్థానిక సంస్థల ఎన్నికల సందర్బంగా ప్రతి గ్రామంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముఖ్యనాయకులు, కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేశారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిందని, పల్లె ప్రగతికి బాటలువేసిందనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో గులాబీ కండువా వేసుకుంటే ఆదరిస్తూ ఆశీర్వదిస్తారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఇప్పటికి గులాబీ కండువా, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల విజయానికి సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## సహకార సంఘాల ఉద్యోగుల నిరసన ధర్నా



గుడివాడ, డిసెంబర్ 8 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ, ) సహకార కేంద్ర బ్యాంకు లో విధులు నిర్వహించే ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ గుడివాడ లీలామహల్ రోడ్డు లోని సహకార కేంద్ర బ్యాంకు వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగాల యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన ధర్నా నిర్వహించారు.ఉద్యోగులకు గ్రాండ్యూటీ చట్టం అమలుపరచాలని, 36 జీవో అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులందరూ 5వ తేదీ నుండి పలు విధాలుగా నిరసన ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఏపీ పిఎసిఎస్ అధ్యక్షుడు టిపిఎస్ హనుమంతరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ సి పి రెడ్డి, ఏపీ పిఏసిఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, కార్యదర్శులు హరీష్, సుజాత, ఆశ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన రామకృష్ణ గౌడ్ ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి: గత రెండు నెలలుగా హాఫీజ్‌పేట డివిజన్ ముఖ్యం గా హాఫీజ్‌పేట గ్రామం లోపారిశుధ్యం సిబ్బంది రాక రోడ్లు పైనా చెత్త ఎక్కడా దుమ్ము అక్కడే ఉంటుంది. చలికాలం అవడం తో వాహనాలు తిరగడం వల్ల దుమ్ము ద్వారా ప్రజలు అనారోగ్యంతో గురవుతున్నారని ప్రజా వాణిలో డీసీ శశిరేఖ మేడం ను కలిసి ఫిర్యాదు చేసిన నిమ్మల రామకృష్ణ గౌడ్. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారుడు శేర్లింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు మిద్దెల మల్లారెడ్డి, మెహరాజ్ రాజు పాల్గొన్నారు.

## తెలంగాణా స్టేట్ పీఆర్టీయు మంథని మండల శాఖ
## అధ్యక్ష కార్యదర్శుల నియామకం



మంథని, డిసెంబర్-08, నేటిశుభోదయ: తెలంగాణ స్టేట్ పీఆర్టీయు మండల అధ్యక్షులు గా ఎగ్గడి సురేష్, ప్రధాన కార్యదర్శిగా పచ్చిక స్వరూప లను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు టీఎస్ పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు గండు కృష్ణమూర్తి తెలియజేసారు. వీరి నియామకం తక్షణమే అమలు లోకి వస్తుందని అయన తెలిపారు. వీరి నియామకం పట్ల మండలశాఖ హర్షం వ్యక్తం చేసారు.తమనుఅధ్యక్ష కార్యదర్శులుగా నియమించిన జిల్లా శాఖ అధ్యక్షులు గండు కృష్ణ మూర్తి, ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలిపారు పిఆర్టియు సంఘ నియమావాలిని గౌరవిస్తూ జిల్లాశాఖ ఆదేశించిన కార్యక్రమాలకు పూర్తి స్థాయిలో సహకరిస్తామని నూతన అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.



## టీడీపీ పాలన లోనే దివ్యాంగులకు ఆదరణ



పులిచెర్ల, డిసెంబర్ 8,(నేటి శుభోదయ) :ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలోనే దివ్యాంగులకు ఆదరణ లభిస్తుందని దివ్యాంగుల సంక్షేమ సంఘం నిర్వాహకులు రెడ్డి శేఖర్ నాయుడు, రెడ్డప్ప అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల దివ్యాంగులకు వరాలు ప్రకటించిన నేపథ్యంలో సోమవారం పులిచెర్ల మండలం కల్లూరు లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. చంద్రబాబు నాయుడుకు ఎప్పుడు రుణపడి ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జూపెడ గ్రామపంచాయతీ ఎన్నికల్లో
## సిపిఎం బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి
## నిమ్మల నరసింహారెడ్డి గెలుపుకై విస్తృత ప్రచారం




తిరుమలాయపాలెం మండలం డిసెంబర్ 8 (నేటి శుభోదయ): జూపెడ గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం బలపరిచిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సర్పంచ్ అభ్యర్థి నిమ్మాల నరసింహారెడ్డి గెలుపు కోసం గ్రామంలో విస్తృత నిర్వహించారు. నిమ్మాల నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే "ఉంగరం గుర్తు"పైన మీయొక్క అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరుతున్నాను. గ్రామ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కారం దిశగా పనిచేస్తానని నాపైన నమ్మకం ఉంచి నన్ను గెలిపిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రత్యర్థులు ఎన్ని మాటలు చెప్పినా "ఉంగరం "గుర్తుని గుర్తు పెట్టుకొని అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని కోరినారు. మీ యొక్క అమూల్యమైన ఓటుని "ఉంగరం" గుర్తుపై వేయండి. నిమ్మాల నరసింహ రెడ్డి గారిని గెలిపించండి.

## ఆత్మశుద్ధికి భగవంతుని దీక్షలు తోడ్పడతాయి

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
### దీక్షాదారులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే
### సర్వ మాలాదారులు దీక్షలను విజయవంతంగా ముగించుకోవాలి: ఎమ్మెల్యే



గుడివాడ, డిసెంబర్ 8 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ఆత్మశుద్ధికి భగవంతుని దీక్షలు తోడ్పడతాయని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సర్వమారాధారులు ఈ ఏడాది తమ దీక్షలను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.గుడివాడ పట్టణం బంటుమిల్లి రోడ్డులో శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన... అయ్యప్ప స్వామి వారి పడిపూజ మహోత్సవంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదివారం రాత్రి పాల్గొన్నారు. సర్వ దీక్ష దారులకు అభివాదాలు చేసిన ఎమ్మెల్యే, వారితో కలిసి భగవత్ భజనలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి అయన ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఎమ్మెల్యే రామును శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానం కమిటీ పెద్దలు ఆలయ సంప్రదాయం ప్రకారం సత్కరించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌహార్దాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రజలందరిపై స్వామివారి కరుణాకటాక్షాలు ఉండాలని, శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులతో ప్రజానీకమంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానం కమిటీ పెద్దలు కొత్త వీరయ్య, తాళ్ళూరి సుబ్బారావు, గంటా ఆనంద బాబు, కొల్లిపర సాయి ,యక్కలి మణిదీప్,తుంపూడి సాంబశివరావు , బుజ్జి, టి రమణ గోపి,ఫణి, కె. రామచంద్ర రావు, శ్రీమన్నారాయణ, అయ్యప్ప, భవాని, తదితర దీక్షా దారులు వేలాదిగా పాల్గొన్నారు.



## నా కంఠంలో శ్వాస ఉన్నంత వరకు ప్రజల కోసమే పోరాడుతా

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, డిసెంబర్-08, నేటిశుభోదయ: రెండేళ్లలో కనీసం రెండువందల మందికి ఉద్యోగాలు ఇప్పించని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఐటీ, ఇండస్ట్రీ మినిస్టర్‌గా విఫలం అయ్యాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. సోమవారం మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన సెంటిలియోన్, టీ వర్క్ కంపెనీల ఆఫీస్‌లను ఆయన సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసి రెండేళ్లు పూర్తి చేసుకున్నరని అన్నారు. రెండేళ్ల కాలంలో మంథనికి కేవలం రెండు సంస్థలు తీసుకువచ్చి గొప్పలు చెప్పుకున్నారని, రెండు సంస్థల్లో కేవలం 22మందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీసీ ఎస్సీ, మైనార్టీ కులంలో పుట్టకపోయినా బ్రాహ్మణుడిగా పుట్టినా మీ కోసమే పనిచేస్తున్నానని చెప్తున్న మంథని ఎమ్మెల్యే ఆనాడు ఈ కులంలో పుట్టాలని అనుకున్నానా పుట్టడమే నా తప్పా అని అన్నారని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ వర్గాల్లో పుట్టకపోయినా మీ కుటుంబానికి మంథని నియోజకవర్గ ప్రజలు 40ఏండ్లుగా అధికారం ఇస్తున్నారని, రాజ్యాంగం గురించి అర్థం కాకనే మోసపోతున్నారని అన్నారు. దేశంలో రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతున్నాడని, రాజ్యాంగంలో ఉన్న అంశాలు మీకులంలో పుట్టకపోయిన వాళ్లకు మా వర్గాలకు ఏం ఉన్నదో తెలియదని, కానీ రాజ్యాంగం పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ, దుద్దిళ్ల కుటుంబానికి రాజ్యాంగంలో ఏం ఉందో తెలుసుకదా అన్నారు. దేశంలో పదేండ్లు రిజర్వేషన్‌లు ఉండాలని, ఎక్కువైతే మరో పదేండ్లు ఉండాలని, అందరూ సమానంగా బతుకాలని, సమానంగా ఎదుగాలని రాసిపెట్టిన అంశం మీకు తెలుసో తెలియదో సమాధానం చెప్పాలన్నారు. 78ఏండ్ల స్వతంత్ర్యంలో 50ఏండ్లు రాహుల్ గాంధీ కుటుంబం దేశాన్ని ఏలితే 40ఏండ్లుగా మంథని నియోజకవర్గాన్ని దుద్దిళ్ల కుటుంబం ఏలుతాందని అన్నారు. నేను లేనప్పుడు మా తమ్ముడు స్థానికంగా ఉండి కేసుల పెట్టంచడు కానీ నౌకర్లు ఇప్పస్తడు, అన్నం పెడుతాడని ఎమ్మెల్యే శ్రీధర్ చెప్పాడని గుర్తు చేశారు. అయితే మీ తమ్ముడి పేరు మీద ఆన్‌లైన్‌లో చూస్తే ఆరు కంపెనీలు కన్పిస్తున్నాయని, అందులో నుంచి ఒక్క కంపెనీని కూడా ఇక్కడకు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. మంథని ఎమ్మెల్యే మంథనికి తీసుకువచ్చిన సెంటిలియోన్ కంపెనీ ద్వారా 17మందికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. వారికి రూ.12నుంచి15వేల జీతాలు ఇస్తున్నట్లు మాకు సమాచారం ఉందన్నారు. పదే పదే ఈ కులంలో పుట్టాలని అనుకోలేదని అంటుంటే మోసపోయిన ప్రజలు మీ కుటుంబానికి 40ఏండ్లుగా అధికారం ఇస్తే అమెరికా చైనా ఎక్కడెక్కడో దేశాలకు పోయి వందల కోట్లు తెస్తున్నా అనిచెప్తున్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ అందులో ఒక్క రూపాయైనా మంథనికి తీసుకువచ్చాడా అని ప్రశ్నించారు. టీవర్క్ కంపెనీ అనేది గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గొప్పగా ఆలోచన చేసి మాజీ సీఎం, మాజీ మంత్రి ప్రారంభించారని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వరంగ సంస్థలో మంథని ఎమ్మెల్యే అయ్య పోటో ఎందుకు పెట్టినట్లోనని అన్నారు. మీ సొమ్ము ఈప్రాంత ప్రజలకు చెంచడు నీళ్లు పోయకుండా ప్రభుత్వ రంగ సంస్థలకు మీ తండ్రి పేరు పెట్టుకోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజలు ఓట్లు వేసి అధికారం ఇస్తే మీ కుటుంబం మాత్రమే అమెరికా వెళ్లాలే కానీ ఇక్కడి వాళ్లు ఎవరూ వెళ్లకూడదన్నదే దుద్దిళ్ల శ్రీధర్ ఆలోచన అని అన్నారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌ది బూర్జువా మెంటాల్టీ అని ఆయన ఎద్దేవా చేశారు. మీ సొంత ఊరు ధన్వాడలోఒక బేంచీ వేయకుండా ఐదురూపాయల సాయం చేయకుండా ఒక్కరికి ఉద్యోగం ఇప్పించలేదన్నారు. తాను మంథని ఎమ్మెల్యేలా హైదరాబాద్‌లో పుట్టలేదని, ఈ మట్టిలో పుట్టిన బిడ్డగా ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా మేలు చేయాలన్నదే తన తపన అని, ఈ క్రమంలో మీ మెదలు వచ్చి ప్రజలకు పని చేయించడానికే మా పోరాటం అన్నారు. ఓట్లు వస్తే నోట్ల సంచులతోవచ్చి అధికారంలోకి రావచ్చనే అహంకారం మంథని ఎమ్మెల్యేదని, కానీ నీరో చక్రవర్తిలాంటి వాళ్లే మట్టిలో కలిసి పోయారని, ప్రజలు చైతన్యం అవుతున్నారని ఆయన అన్నారు. తమపై ఎన్ని కుట్రలు చేసినా, తమ నాయకులను కొనుగోలు చేసినా, తమను జైలుపాలు చేసినా చివరి రక్తపు బొట్టు ఉన్నంత వరకు, కంఠంలో చివరి శ్వాస ఉన్నంత వరకు దుద్దిళ్ల కుటుంబం వేల కోట్ల సంపాదనపై ఉన్న దృష్టి మీద సమాజాన్ని మెల్కొపేలా పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ నేతలు పుప్పాల తిరుపతి, తగరం శంకర్ లాల్, ఆరెపల్లి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో 130 కోట్ల భారీ నిధులు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

### అభివృద్ధిలో రాజీ లేదు వచ్చిన ప్రతి పైసా నియోజకవర్గానికే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 08 నేటి శుభోదయ: అర్బన్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా గత రెండు సంవత్సరాల కాలంలో సుమారు రూ.130 కోట్ల నిధులు తీసుకురావడంలో తాను విజయం సాధించానని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ వెల్లడించారు.ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు.

### అభివృద్ధి పనులకు నిధుల వివరాలు

నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను ముఖ్యమంత్రికి నిరంతరం లేఖలు రాయడం,అసెంబ్లీలో డిమాండ్ చేయడం ద్వారా నిధులను సాధించినట్లు ఎమ్మెల్యే వివరించారు.టి యు ఎఫ్ ఐ డి ఐ సి ద్వారా ప్రతి డివిజన్ అభివృద్ధి కోసం కోటి రూపాయలు చొప్పున నిధులు తీసుకురావడం జరిగింది.నిజామాబాద్ నగర అభివృద్ధి కొరకు ప్రభుత్వానికి 100 కోట్ల ఎస్టిమేషన్ వేసి ఇస్తే,ప్రభుత్వం గత నెలలో రూ.37 కోట్లు విడుదల చేసింది.నూడా ద్వారా అభివృద్ధి పనుల కోసం రూ.23 కోట్లు,ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి రూ.2.76 కోట్లు,396 డబుల్ బెడ్ రూముల మరమ్మత్తుల కొరకు రూ.1.25 కోట్లు,పెండింగ్ పనులు స్పెషల్ ఫండ్ క్రింద ప్రగతి నగర్ స్మశాన వాటిక రూ.3.8 కోట్లు,సోనీ ఫంక్షన్ హాల్ దగ్గర ఉన్న బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయడానికి రూ.4.6 కోట్లు.మొత్తం సుమారు130 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.గత అసెంబ్లీ సెషన్ లో బలంగా గలం వినిపించడం ద్వారానే తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేశారు అని తెలిపారు.అదేవిధంగా నిజామాబాద్ నగరంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయించడం కోస%శీ% తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు..

### అవినీతి రహిత అభివృద్ధి లక్ష్యం

భవిష్యత్తులో కూడా నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింతగా నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు.ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైసా కూడా అవినీతి లేకుండా నా నియోజకవర్గ అభివృద్ధి కోసం మాత్రమే ఖర్చు చేస్తాను అని పేర్కొన్నారు.ప్రజలకు సేవ చేయడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి నాగొల్ల లక్ష్మి నారాయణ,మాస్టర్ శంకర్,బీజేపీ జిల్లా సెక్రెటరీ జ్యోతి,జిల్లా మీడియా కన్వీనర్ వీరేందర్,ఆనంద్ రావు,మండల్ ప్రెసిడెంట్ నాగరాజు, ఇప్పకాయల కిషోర్,మాజీ కార్పొరేటర్ ప్రభాకర్,బురుగుల వినోద్,బైకన్ మధు మాజీ కార్పొరేటర్,మల్లేష్ గుప్తా,మండల ప్రెసిడెంట్ బాబీ సింగ్,ఆకుల శ్రీనివాస్,బట్టు రాఘవేంద్ర బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## ముక్కోటి ఉత్సవాల ఏర్పాట్లు కోసం!...

### శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు!...



వి.ఆర్.పురం,డిసెంబర్8(నేటి శుభోదయ ప్రతినిధి): త్వరలో ముక్కోటి సమీపిస్తున్న తరుణంలో శ్రీరామగిరి, పరిసర ప్రాంతాలు,గోదావరి నదీతీరంలో శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,సోమవారం పరిశీలించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ! ముక్కోటి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని భారీగా భక్తులు వచ్చేఅవకాశం ఉందని, భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాల ఏర్పాటుకు పరిశీలిస్తున్నామని తెలిపారు. గోదావరి పరివాహాక ప్రాంతంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని చెప్పారు.భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని. సీతారాముల దర్శనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో,దేవాదాయ శాఖ, అధికారి,ఆలయ అర్చకులు సౌమిత్రి పురుషోత్తమ చార్యులు,శ్రీరామగిరి ఉప సర్పంచ్ కోడిశాల దుర్గారావు,నాయకులు కమ్మచిచ్చు సత్యనారాయణ(సత్తిబాబు) లక్ష్మణ్ రావు,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ అభ్యర్తులను
## సర్పంచ్ లుగా గెలిపించుకోవాలి: డాక్టర్ మెతుకు ఆనంద్



నేటి శుభోదయ వికారాబాద్ 08డిసెంబర్ : ఈరోజు మర్పల్లి మండలం పట్లూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ బషీర్, నాయకులు షోకత్, ముజిబ్ అలీ, పెద్దోళ్ళ శేఖర్, ఎర్రలగుల అంబయ్య, గోపాల్, అజామ్, బాబా, పెద్దోళ్ళ ప్రభు మరియు యాభై మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు వికారాబాద్ జిల్లా %దీ=ా% పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ గారు మాట్లాడుతూ... గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు
## పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 08 నేటి శుభోదయ: గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ విధులలో నిమగ్నం అయి ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఎంపీడీఓ కార్యాలయాలలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు సంబంధిత మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న బోధన్,చందూర్,కోటగిరి,మోస్రా,పోతంగల్,రెంజల్,రుద్రూర్, సాలూర,వర్ని, ఎడపల్లి,నవీపేట మండలాలల్లో ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులందరూ ఈ నెల 9 వ తేదీ లోపు సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా,రెండవ దశలో ఎన్నికలు జరుగనున్న ధర్పల్లి,డిచ్పల్లి,ఇందల్వాయి,మాక్లూర్,మోపాల్,నిజామాబాద్, సిరికొండ,జక్రాన్పల్లి మండలాల్లో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు ఈ నెల 10 నుండి 12వ తేదీ లోపు సంబంధిత మండలంలోనిఎంపీడీఓ కార్యాలయంలోని ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. మూడవ దశ ఎన్నికలు జరగనున్న ఆలూర్,ఆర్మూర్,బాల్కొండ,భీమ్గల్, డొంకేశ్వర్,కమ్మర్పల్లి, మెండోరా, మోర్తాడ్,ముప్కాల్, నందిపేట్,వేల్పూర్,ఏర్గట్ల మండలాలలో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో డిసెంబర్ 13 నుండి 15వ తేదీ లోపు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఉద్యోగులు తమకు విధులు కేటాయించిన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో నిర్ణీత తేదీలోపు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకుని ఓటు వేయాలని కలెక్టర్ సూచించారు.

## మొదటి విడత పోలింగ్ నేపథ్యంలో
## ఈ నెల 11న వేతనంతో కూడిన సెలవు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 08 నేటి శుభోదయ: గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొదటి విడతగా ఈ నెల 11న పోలింగ్ జరుగనున్న మండలాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి దశ ఎన్నికలు నిర్వహించనున్న బోధన్,చందూర్,కోటగిరి, మోస్రా, పోతంగల్ ,రెంజల్,రుద్రూర్, సాలూర,వర్ని, ఎడపల్లి,నవీపేట మండలాల్లో అన్ని ప్రభుత్వ,ప్రభుత్వేతర సంస్థలకు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ప్రైవేట్ వ్యాపార,వాణిజ్య సంస్థల యాజమాన్యాలు వారి వద్ద పని చేసే ఉద్యోగులు,సిబ్బందికి ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన వెసులుబాటు కల్పిస్తూ అనుమతివ్వాలన్నారు.కాగా ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాలుగా వినియోగిస్తున్న విద్యా సంస్థలకు,ప్రభుత్వ సంస్థలకు ఈ నెల 10,11వ తేదీలలో రెండు రోజుల పాటు సెలవు దినాలుగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు.

## బ్యాట్ గుర్తుకు ప్రజాల మద్దతు కోరుతున్న అభ్యర్థి

### మల్లాపూర్ తండాలో సర్పంచి అభ్యర్థి రాధా లక్ష్మణ్ జోరుగా ప్రచారం



షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, డిసెంబర్ 08: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం మల్లాపూర్ తాండ గ్రామపంచాయతీ ఎన్నికలు దగ్గర పడడంతో మల్లాపూర్ తండాలో తండావాసులను చైతన్యం చేస్తూ బ్యాట్ గుర్తుపై అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తండా వాసులను కోరుతున్నాడు గడపగడప తిరుగుతూ ఎన్నికల గతంలో ఎంపీటీసీగా పనిచేసిన అనుభవాన్ని తండావాసులకు వివరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తండవాసులకు భరోసా కల్పిస్తున్నారు రాధా లక్ష్మణ్ మల్లాపూర్ తండాలో పర్యటిస్తూ ప్రజలను ఆశీర్వదించాలని కోరుతున్నారు అభ్యర్థి మాట్లాడుతూ ప్రజాల ఆశయాలు నెరవేర్చే అభివృద్ధి మా లక్ష్యం పారదర్శక పాలన గ్రామ అభివృద్ధి శుభ్రత మౌలిక వసతుల రోడ్డు రవాణా విస్తరణ కోసం కృషి చేస్తా అని తెలిపారు గ్రామంలోని పలు ప్రధాన వీధులు బస్తీలు వాడలలో ప్రచారం కొనసాగిస్తూ స్థానికులతో సమావేశమై వారి సమస్యల గురించి తెలుసుకున్నారు ప్రచారం సమయంలో స్థానికులు కూడా అభ్యర్థికి తమ సమస్యలు వివరించగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఎన్నికల వాతావరణంలో మల్లాపూర్ తండా మొత్తం ఉత్సాహభరితంగా మారింది బ్యాట్ గుర్తుకు మద్దతుగా యువత మరియు మహిళలు కూడా ప్రచారంలో పాల్గొంటున్నారు,

## మియాపూర్ లో కబ్జాలపై హైడ్రా కన్ను..

### 600 కోట్లు విలువైన ప్రభుత్వ భూమిని రక్షించిన హైడ్రా అధికారులు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి : మియాపూర్ మక్త మహబూబ్‌పేట్ గ్రామ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 44/5లోని ప్రభుత్వంకు చెందిన 5 ఎకరాల భూమిపై గత కొంతకాలంగా కొందరు కబ్జా దారులు ప్రైవేట్ వ్యక్తుల కి షెడ్లు నిర్మించి కిరాయికి ఇచ్చుకుంటూ అక్రమంగా ఆక్రమించుకునీ సొమ్ము చేసుకుంటున్నారు. స్థానికులు ఈ విషయం పై హైడ్రాకూ ఫిర్యాదు చేయడంతో అధికారులు తక్షణమే స్పందించారు. సోమవారం ఉదయం హైడ్రా బృందం సంఘటనా స్థలానికి చేరుకుని ప్రభుత్వ భూమిపై నిర్మించిన షెడ్లను కూల్చివేసింది. తర్వాత భూమి చుట్టూ కంచె ఏర్పాటు చేసి, ఇది ప్రభుత్వ స్థలం అని స్పష్టంగా చూపించే విధంగా బోర్డులు స్థాపించారు. అక్రమంగా ప్రభుత్వ భూములను ఆక్రమించే ఎంతటి వారి పైన కూడా కఠిన చర్యలు తప్పవని హైడ్రా అధికారులు హెచ్చరించారు. ఆ భూమి మార్కెట్ విలువ 600 కోట్ల రూపాయలు పైచిలుకు ఉందని అధికారులు పేర్కొన్నారు.




## ఘనంగా మాదాల రాజేష్ జన్మదిన వేడుకలు..

### యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..




మియాపూర్ నేటి శుభోదయ ప్రతినిధి.. : యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాదాల రాజేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని, మియాపూర్ వివేకానంద ఆశ్రమం వద్ద ప్రత్యేకమైన అన్నదాన కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. మానవ సేవే మాధవ సేవ" అనే మహోన్నత భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, అనాథ పిల్లలు మరియు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజన వితరణ చేయబడింది. అనంతరం కేక్ కట్టింగ్ చేసి స్వీట్స్ పంపిణీ చేస్తూ పాల్గొన్నవారు ఆనందాన్ని పంచుకున్నారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. సమాజంలోని నిరుపేదలు, వృద్ధులు, అనాథలకు సేవ చేయడం ట్రస్ట్ యొక్క ప్రధాన లక్ష్యమని, మానవతా విలువలను మరింత విస్తరించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదాల రాజేష్, వంశీ, గోకినేపల్లి రమేష్, ప్రవీణ్, రత్నచారి, వినోద్, సతీష్, సాయి నిఖిల్, వినయ్, భార్గవ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## యువతతోనే గ్రామ అభివృద్ధి

### మల్లాపూర్ తాండ సర్పంచ్ అభ్యర్థి అముగోత్ అనిత రాజు

### మల్లాపూర్ తాండ గ్రామస్తులు నన్ను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించగలరు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్0 8 : యువతతోనే గ్రామం అభివృద్ధి జరుగుతుందని మల్లాపూర్ తాండ సర్పంచ్ అభ్యర్థి అముగోత్ అనిత రాజు అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని గుడితాండలో సర్పంచ్ అభ్యర్థి అనిత రాజు గ్రామస్తులతో కలిసి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలతో జోరుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి అనిత రాజు మాట్లాడుతూ..తనను ఆదరించి.. ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న అండదండలతో మల్లాపూర్ తండాను అన్ని మౌలిక సదుపాయాలను కల్పించి, ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మల్లాపూర్ తాండ సర్పంచ్ అభ్యర్థి అనిత రాజు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనే మా లక్ష్యం

### టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి, పత్రిక కు అనుబంధ కాదు

### గత రాష్ట్ర, జిల్లా కమిటీలన్నీ రద్దు

### త్వరలో నూతన రాష్ట్ర, జిల్లా కమిటీల ఏర్పాటు

### వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య




ఖమ్మం, నేటి శుభోదయ ::: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు సాధించేవరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాడుతుందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య స్పష్టం చేశారు.



సోమవారం ఖమ్మంలోని కోణార్క్ హోటల్‌లో సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సంఘం పనిచేస్తుందని తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ పట్ల కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మామిడి సోమయ్య తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులను అయోమయానికి గురి చేసేందుకు, సంఘం తమదే అన్నట్లుగా కొందరు మాజీ నాయకులు చేస్తున్న ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్‌లోని వ్యవస్థాపక సభ్యులు అన్ని జిల్లాలు తిరుగుతూ సంఘం బలోపేతానికి ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో కూడా సంఘాన్ని బలోపేతం చేయడానికి త్వరలో జిల్లా మహాసభ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ప్పటికీ జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి టీడబ్ల్యూజేఎఫ్ సిద్ధమవుతుందని హెచ్చరించారు. జర్నలిస్టుల పక్షాన నిలబడి సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఐఎఫ్‌డబ్ల్యుజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఐఎఫ్‌డబ్ల్యుజే నిరంతరం పోరాడుతోందని అన్నారు. జర్నలిస్టుల కోసం ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ తీసుకుంటున్న ప్రతి నిర్ణయం పూర్తిగా జర్నలిస్టుల సంక్షేమం కోసమేనని మామిడి సోమయ్య మరోసారి స్పష్టం చేశారు. ఎలాంటి రాజకీయ పార్టీ ప్రభావం లేకుండా, పూర్తిస్థాయి స్వతంత్రతతో టీడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తోందని చెప్పారు. గతంలో కొందరు సంఘం పేరును దుర్వినియోగం చేసి వ్యక్తిగత ప్రయోజనాలు పొందేందుకు యత్నించారని విమర్శించారు. ఇకపై అలాంటి వాటికి తావులేకుండా క్రమశిక్షణాత్మక విధానాలతో




సంఘాన్ని ముందుకు తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంతో పాటు ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, వేతన భద్రత, వృద్ధాప్య పెన్షన్, అక్రెడిటేషన్ విధానాల్లో పారదర్శకత వంటి అంశాలపై కూడా ప్రభుత్వ స్థాయిలో సమగ్ర పోరాటం చేపడతామని తెలిపారు. ఈ సమస్యలన్నింటిపై త్వరలో ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించడంతో పాటు వివిధ దశల్లో ఉద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లా జర్నలిస్టులు సంఘ




పునర్నిర్మాణంలో చురుకుగా పాల్గొని బలమైన కమిటీ నిర్మాణానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న జిల్లా కమిటీల్లో యువ జర్నలిస్టులకు సముచిత ప్రాధాన్యం ఇస్తామని, అనుభవజ్ఞులైన సీనియర్ జర్నలిస్టుల సలహాలు, మార్గదర్శకత్వంతోనే సంఘాన్ని ముందుకు నడిపిస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల సాధన కోసం చిన్న పెద్ద పత్రికలతో పాటు అందరూ జర్నలిస్టులు తమతో కలిసి రావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సమావేశానికి హాజరైన జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ లక్ష్యాలను స్వాగతిస్తూ పూర్తి మద్దతు ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘం తీసుకునే ప్రతి పోరాటంలో భాగస్వాములుగా ఉంటామని స్పష్టం చేశారు. సమావేశం చివర్లో సమిష్టి ఉద్యమంతోనే జర్నలిస్టుల హక్కులను సాధించగలమని నినాదాలు చేస్తూ సమావేశాన్ని ముగించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు అడ్‌హాక్ కమిటీని ప్రకటించారు. ఖమ్మం జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్‌గా టీ. సంతోష్ చక్రవర్తి, కో-కన్వీనర్లుగా అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, నానబాల రామకృష్ణ, వందనపు సామ్రాట్‌లను రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఇప్పటివరకు ఉన్న టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జిల్లా కమిటీలన్నీ రద్దు చేసినట్లు, త్వరలో కొత్త రాష్ట్ర కమిటీతో పాటు అన్ని జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం సత్తుపల్లి కి చెందిన సీనియర్ రిపోర్టర్ దమ్మాలపాటి సత్యనారాయణ మృతికి సంతాపం ప్రకటించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, జి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి. గోపాల్, సూర్యపేట కమిటీ బాధ్యులు పాల్వాయి జానయ్య, సీనియర్ జర్నలిస్టులు రఘురాం, సాదిక్ పాషా, న్యాయ సలహాదారులు పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అంటే కొందరి పార్టీ కాదు అందరి పార్టీ

- కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయి
- గత పాలకులు ఈ పదేళ్లల్లో ఇన్ముల్ నర్వ గ్రామాన్ని ఏమి అభివృద్ధి చేశారో చూపించాలి
- జేపి దర్గాలో కోటి రూపాయలతో మల్టీపర్పస్ హాలును మంజూరు
- మూడు కోట్ల రూపాయలతో జేపీ దర్గా బైపాస్ రోడ్డు ఏర్పాటు
- జేపి దర్గా తో పాటు ఇన్ముల్ నర్వ గ్రామానికి 18 కోట్లు మంజూరు చేశాను




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 8 : షాద్ నగర్ : నియోజకవర్గంలోని పళ్ళు మండలాలలో సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలన్న ఉద్దేశంతో ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఆగిరు మమతా రవికుమార్ గుప్తా ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. గత ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప గ్రామాన్ని అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని అన్నారు. మీ అందరి ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని కోరారు. ఇంతకుముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ఇన్ముల్ నర్వ గ్రామంలో అభివృద్ధి పనులు జరిగాయి తప్ప గత పది సంవత్సరాలలో అధికారంలో ఉన్న గత ప్రభుత్వ నాయకులు ఏం చేశారు చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాలలో జెపి దర్గాలో ఐదు కోట్లతో బస్టాండ్ నిర్మాణంతో పాటు మూడు కోట్ల రూపాయలతో బైపాస్ రోడ్డు ఏర్పాటు నిధులు మంజూరు చేశామని అలాగే కోటి యాభై లక్షల రూపాయలతో పెద్ద హాలును, 65 లక్షలతో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుతోపాటు 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు,మహిళా బిల్డింగును మంజూరు, ముదిరాజులకు 50 లక్షల రూపాయలతో ముదిరాజ్ భవనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు 400 రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగింది. అలాగే అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తామని అన్నారు. మైనార్టీ సోదరులకు కబ్రస్తాన్ కు భూమి సర్వే చేయించి త్వరలోనే గ్రేవీ యార్డు ఏర్పాటు చేసుకుందామని అన్నారు. 4500 జనాభా కలిగిన గ్రామానికి ఇప్పుడున్న గ్రామపంచాయతీ భవనం సరిపోని కారణంగా 50లక్షల రూపాయలతో క్రొత్త గ్రామపంచాయతీ భవనాన్ని ఏర్పాటు చేసుకుందామని అన్నారు. అలాగే జేపి దర్గా లొ పోలీస్ అవుట్ పోస్ట్ తో పాటు హాస్పిటల్ మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు మహిళా సంఘాలలో సభ్యురాలైన మహిళ ప్రమాదం బారినపడి చనిపోతే 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషన్ అందిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలకు సన్నబియ్యాన్ని ఇస్తున్నామని ఇలాగే భవిష్యత్తులో సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండాలని అందుకే ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. అలాగే ఇన్ముల్ నర్వ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఆగిరు మమత రవికుమార్ గుప్తనే గెలిపించాలని కోరారు.

# ఓయాసిస్ జనని యాత్రకు మధిరలో అపూర్వ స్పందన

### సంతానం కోసం ఎదురుచూసే దంపతులకు ఇంటి గడప వద్దకే ఉచిత పరీక్షలు, నిపుణుల సేవలు

మధిర, నేటి శుభోదయ ::: భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన రీప్రొడక్టివ్ మెడిసిన్ సంస్థల్లో ఒకటైన ఓయాసిస్ ఫెర్టిలిటీ చేపట్టిన 'ఓయాసిస్ జనని యాత్ర'కు మధిరలో అద్భుతమైన స్పందన లభించింది. దేశవ్యాప్తంగా ఫెర్టిలిటీపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో టైర్ ఒకటి , రెండు, మూడు ప్రాంతాల్లో ఫెర్టిలిటీ స్క్రీనింగ్, నిపుణుల మార్గదర్శక సేవలను నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లడం ఈ యాత్ర ముఖ్యోద్దేశం.

#### ఉచిత పరీక్షలు, సలహాలు

సంతానం కోసం ఎదురుచూస్తున్న దంపతుల కోసం యాత్ర బస్సు ద్వారా ప్రత్యేక సేవలు అందించారు. ఇందులో భాగంగా ఉచిత ఫెర్టిలిటీ కన్సల్టేషన్లు, ఉచిత ఏఎంహెచ్ పరీక్ష (అమ్మాయిలకు), ఉచిత వీర్య పరీక్ష (అబ్బాయిలకు), మరియు ఉచిత హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. నమూనా సేకరణ కోసం బస్సులోనే శుభ్రమైన, సురక్షితమైన వసతులను ఏర్పాటు చేశారు. జీవనశైలి మార్పులు, ఆలస్య వివాహాలు, శాస్త్రీయ అవగాహన లోపం వంటి కారణాల వల్ల ఫెర్టిలిటీ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో, కుటుంబాలు ఆరోగ్యకరమైన



నిర్ణయాలు తీసుకునేలా శాస్త్రీయ సమాచారాన్ని సమాజ స్థాయికి తీసుకెళ్లడమే ఈ సేవా కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

#### కీలక పాత్ర పోషిస్తున్న జనని యాత్ర : మల్లు నందిని

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని భట్టి విక్రమార్క మాట్లాడుతూ శాస్త్రాధారిత సమాచారం ప్రజలకు అందితే అపోహలు తొలగి, కుటుంబాలు శక్తివంతం అవుతాయని తెలిపారు. తల్లిదండ్రులు కావాలనే తమ ప్రయాణంలో సరైన దశలో సహాయం అందించేందుకు 'ఓయాసిస్ జనని యాత్ర' కీలక పాత్ర పోషిస్తోందని ఆమె అభినందించారు. ఓయాసిస్ ఫెర్టిలిటీ మెడికల్ డైరెక్టర్ అండ్ కో-ఫౌండర్ డా. దుర్గా జి. రావు మాట్లాడుతూ, "ఆధునిక, సాక్ష్యాధారిత ఫెర్టిలిటీ సమాచారాన్ని




సమాజాల మధ్యకే నేరుగా తీసుకెళ్తూ, అనేక కుటుంబాలకు భవిష్యత్తుపై ఆశనిస్తున్నాం" అని పేర్కొన్నారు. సీఈఓ పుష్కరాజ్ షెనాయ్ మాట్లాడుతూ, నిపుణుల కన్సల్టేషన్, డయగ్నస్టిక్స్ సేవలను గ్రామీణ స్థాయికి విస్తరించడమే తమ లక్ష్యమన్నారు. రీజినల్ మెడికల్ హెడ్ అండ్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా. కావ్య రావు జలగం మాట్లాడుతూ, గత యాత్రలకు వచ్చిన ప్రజాదరణ దంపతులు సరైన వైద్య మార్గదర్శనం కోసం ఎంత ఆసక్తిగా ఉన్నారో తెలియజేస్తుందని అన్నారు.

#### నేతల భాగస్వామ్యం

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురంశెట్టి కిషోర్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా, మాజీ మున్సిపల్ చైర్మన్ మొండితోక నాగరాణి సుధాకర్, మధిర నియోజకవర్గ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బండారీ నరసింహారావు, మైలవరపు చక్రి, మైనారిటీ సెల్ అధ్యక్షులు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు. యాత్రకు వచ్చిన అపార స్పందన తమకు సంతృప్తినిచ్చిందని నిర్వాహకులు తెలియజేశారు. మధిర తర్వాత ఈ జనని యాత్ర తెలంగాణ రాష్ట్రంలో మరిపెడ, హనుమకొండ ప్రాంతాలకు వెళ్లి మరిన్ని సముదాయాలకు ఫెర్టిలిటీ అవగాహనను చేరుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఓయాసిస్ ఫెర్టిలిటీ 2009లో స్థాపించబడింది. దేశవ్యాప్తంగా 34 కేంద్రాల ద్వారా ఐవిఎఫ్, ఐయుఐ, ఐసిఎస్ఐ వంటి అత్యాధునిక రీప్రొడక్టివ్ సేవలను నైతికత, శాస్త్రీయ నిబద్ధతతో అందిస్తూ అనేక కుటుంబాలకు సంతాన సాఫల్యాన్ని అందిస్తోంది.

## విజయ్ పిలుపు యువత భవితకు మలుపు



బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 8: సోమవారం బాపట్ల పట్నానికి విజయ్ పిలుపు యువత భవితకు మలుపు అనే నినాదంతో బాపట్లకు విచ్చేసిన విజయ్ కుమార్ ఐఏఎస్ కు బాపట్ల పట్టణంలో ఘన స్వాగతం పలికిన మోదుగుల శంకర్ రెడ్డి, సన్నీ ,బాపట్ల పట్టణంలో గల సాయిరాం కన్వెన్షన్ హాల్ లో కార్యక్రమానికి విచ్చేసి ముందుగా అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళి అర్పించారు.

## తీగాపూర్ గ్రామము లో జయప్రద జగన్మోహన్ రెడ్డి గెలుపు ఖాయం

**ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి -బ్యాట్ గుర్తుకే మన ఓటు**

**అభివృద్ధికి మార్పు సంకల్పం సర్పంచ్ అభ్యర్థి**

**జయప్రద జగన్మోహన్ రెడ్డి ప్రజల మద్దతు వెల్లువ**





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 08: షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం తీగాపూర్ గ్రామంలో జయప్రద జగన్మోహన్ రెడ్డి గెలుపు ఖాయమైందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.కొత్తూరు మండలంలోని తీగాపూర్ లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జయప్రద జగన్ మోహన్ రెడ్డి ప్రచారానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హాజరై జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామంలో మేం చేసిన అభివృద్ధి పనులు ఇంటింటికి మంచినీటి సౌకర్యం, బీటీ,సీసీ రోడ్ల నిర్మాణాలు,ముఖ ద్వారానికి రోడ్డు నిర్మాణాలు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని వీటిని చూసి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి జయప్రద జగన్మోహన్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైసిగల్ల రమేష్, గ్రామస్తులు మహిళలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## కోరుకొండ భూముల సమస్య పరిష్కారం చివరి దశలో ఉంది.. ఈలోగా అధికారులు రైతుల భూముల జోలికి రావద్దు..'

రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): కోరుకొండ భూముల సమస్య పరిష్కారం చివరి దశలో ఉందని.. ఈలోగా రైతుల భూముల జోలికి రావద్దు..'దేవస్థానం పేరుతో రైతుల భూములను స్వాధీనం చేసుకోవడానికి చేసే ప్రయత్నం సరికాదని దేవస్థానం అధికారులను రాజానగరం ఎమ్మెల్యే బలరామకృష్ణ ఆదేశించారు. సోమవారం జాయింట్ ఇన్స్పెక్షన్ పేరుతో రెవెన్యూ ఎండోమెంట్ అధికారులు రైతులకు సంబంధించిన భూములలో తనిఖీలను చేపట్టారు .ఈ విషయం తెలిసినటువంటి రైతాంగం సదరు అధికారుల చర్యలను తప్పు బట్టి నిరసన తెలియజేశారు. పొలాల నుండి రైతులు కోరుకొండ తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి నిరసన కార్యక్రమం చేపట్టారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బలరామకృష్ణ రైతుల వద్దకు వచ్చి అధికారులను నిలదీశారు .ఈ సమాచారం తనకు తెలియజేయలేదని అదేవిధంగా రైతులకు కూడా చెప్పకుండా పొలాలలోకి వెళ్లడం ఎంతవరకు సమంజస మనీ నిలదీశారు. ఒక ప్రక్కన భూములకు సంబంధించి సమస్యను పరిష్కరించడానికి తగిన విధంగా ప్రయత్నాలు చేస్తున్నానని ఈ సందర్భంలో ఎలాంటి చర్యలు తగవని ఎమ్మెల్యే బలరామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు రొంగల శ్రీనివాస్, ఉప్పలపాటి వీరాస్వామి, మద్దాల రమణ, ముంద్రు రామారావు చౌదరి, సూరంపూడి సూరిబాబు, కాటూరి మోహన్, ఇసుకపల్లి రాజారావు, గరగ శ్రీధర్, పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా గెలిపిస్తే అద్భుతమైన అభివృద్ధి చేస్తా

**సర్పంచ్ అభ్యర్థి చిట్టెడి నరసింహారెడ్డి**

**ఉంగరం గుర్తుకు ఓటేసి నన్ను ఆశీర్వదించండి**

**గ్రామ పెద్దల నిర్ణయమే నా నిర్ణయం.**

**పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 08 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం మల్లాపూర్ గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామంలో అద్భుతమైన అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి చిట్టెడి నరసింహారెడ్డి స్పష్టం చేశారు. కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి చిట్టెడి నరసింహారెడ్డి ఇంటింటికి తిరిగి తమ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి నరసింహ రెడ్డి మాట్లాడుతూ..గ్రామ అభివృద్దే తన లక్ష్యమని,ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. ప్రజల మద్దతుతో గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయనున్నట్లు ఆయన చెప్పారు.ఇంటింటి ప్రచారంలో ఆయనకు యువత,మహిళలు, పెద్దలు విశేష ఆదరణ లభించింది.ఈ ప్రచారంలో గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

# జర్నలిస్టు కృష్ణ ఇంట్లో చోరీ కేసులో వీడిన మిస్టరీ

**రూ. 8 లక్షల 62వేల విలువైన నగలు నగదు స్వాధీనం**

**ఇద్దరు నిందితులు అరెస్టు - రిమాండ్ కు తరలింపు**

**ఒక బైక్.. సెల్ ఫోన్లు స్వాధీనం**

**షాద్ నగర్ ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ వెల్లడి**

**పాత నేరస్తుడు సురేందర్ పై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 08 : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నమస్తే తెలంగాణ దినపత్రిక సీనియర్ జర్నలిస్టు కొండే కృష్ణయ్య అలియాస్ కృష్ణ ఇంట్లో పట్టపగలు జరిగిన చోరీ కేసులో షాద్ నగర్ పోలీసులు పురోగతి సాధించారు. రూ. 8 లక్షల 62వేల విలువైన నగలు నగదు స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులు అరెస్టు చేసి - రిమాండ్ కు తరలించారు. అదే విధంగా వారి వద్ద ఒక బైకు సెల్ ఫోన్లు స్వాధీనపరుచుకున్నారు. సోమవారం షాద్ నగర్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ మీడియాకు వివరాలను వెల్లడించారు. పట్టణ సీఐ విజయ్ కుమార్ తదిత పోలీసు సిబ్బంది ఈ సమావేశంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసు వివరాలను ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ వెల్లడిస్తూ.. షాద్ నగర్ పట్టణానికి చెందిన నమస్తే తెలంగాణ సీనియర్ జర్నలిస్టు కొండే కృష్ణయ్య (కృష్ణ) ఇంట్లో డిసెంబర్ మూడవ తేదీన తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటికి తాళం వేసి కృష్ణ అతని భార్య భాగ్యలక్ష్మి చిన్న రేవల్లి గ్రామానికి పనిమీద వెళ్లారు అని ఏసిపి తెలిపారు. ఊరి నుండి వచ్చి చూసే వరకు ఇంటి తాళాలు విరగొట్టి ఇంట్లో ఉన్న నగలు నగదు దోచుకు వెళ్లారు అని తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. వికారాబాద్ జిల్లా రామయ్య గూడ గ్రామానికి చెందిన కావలి సురేందర్ అలియాస్ బుడిగే శ్రీధర్, అలియాస్ ఎల్లయ్య తోపాటు అదే జిల్లా తాండూరు మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన కర్నే నర్సింహులు ఇరువురు తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతుంటారని ఇందులో భాగంగానే ఈ నెల మూడో తారీకున జర్నలిస్టు కృష్ణ ఇంట్లో చోరీకి పాల్పడినట్లు తెలిపారు. 62,000 నగదు, 3.2 తులాల బంగారు నాలుగు గొలుసు ఆభరణాలు, మరో బంగారు నల్లపూసల దండ చోరీకి పాల్పడినట్లు ఏసిపి తెలిపారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఏసిపి తెలిపారు. పట్టణ సీఐ విజయకుమార్, డిఐ వెంకటేశ్వర్లు, డిఎస్ఐ శివారెడ్డి, క్రైమ్ బృందం కానిస్టేబుల్ మోహన్ కరుణాకర్ జాకీర్ రాజు సంతోష్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్ తదితరులు చాకచక్యంగా వ్యవహరించి కేసులో పురోగతి లభించేలా నిందితులను పట్టుకున్నారని తెలిపారు. వీరికి ఉన్నతాధికారుల ద్వారా రివార్డులు అందజేస్తామని తెలిపారు.

### కరుడుగట్టిన నేరస్తులే..

దొంగతనం కేసులో ప్రధాన నిందితుడైన కావలి సురేందర్ పై ఎల్బీనగర్, మేడిపల్లి, సరూర్ నగర్, చైతన్యపురి, భువనగిరి, బాలానగర్ పట్టణం, చంద్రయన్ గుట్ట, గద్వాల, విజయనగరం, వికారాబాద్, ఘట్కేసర్, సంగారెడ్డి, తిరుపతి, సైదాబాద్ పోలీస్ స్టేషన్లో పలు కేసులు నమోదయ్యి ఉన్నాయని వీటిలో పలు సందర్భాల్లో జైలుకు కూడా వెళ్లి వచ్చినట్లు సురేందర్ క్రిమినల్ రికార్డు గురించి ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ వివరించారు. నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇదిలా ఉండగా ఎన్నికల వేళ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో తల మునకలై ఉన్న నేపథ్యంలో కూడా చోరీ కేసులు అత్యంత శీఘ్రంగా చేదించి శభాష్ అనిపించుకున్నారు.

## తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు 1384 మంది సిబ్బందితో బందోబస్తు:పోలీస్ కమిషనర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 08 నేటి శుభోదయ: నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పీ.ఎస్.,శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని రకాల పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.మొదటి విడత బోధన్ డివిజన్ పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికలు గలవు.ఇట్టి సబ్ డివిజన్ పరిధిలో 11 మండలాలలో 1084 గ్రామపంచాయతీలు 1642 వార్డులలో 268 పోలింగ్ కేంద్రాలలో 2,61,210 మంది ఓటర్లు గలరు.ఈ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ శాఖ పరంగా ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది.ఇందుకుగాను సబ్ డివిజన్ పరిధిలోని ఎన్నికలు నిర్వహించే ప్రాంతాలలో మూడు చెక్ పోస్ట్ లను(సాలూర,కండ్ గావ్,పోతంగల్)ఏర్పాటు చేసి నిర్విరామముగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. లిక్కర్ మొత్తం 361.46 లీటర్లు సీజ్ చేయడం జరిగింది,వాటి విలువ దాదాపు 2,56,985/- గలదు. బోధన్ డివిజన్ పరిధిలో బైండోవర్లు మొత్తము183 మందిని సంబంధిత తహసీల్దారుల ముందు హాజరు పరిచి బైండోవర్ చేయడం జరిగింది. బోధన్ డివిజన్ పరిధిలో ఈ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమా నియమావళిని ఉల్లంఘించినటువంటి వారిపై మూడు కేసుల నమోదు చేయడం జరిగింది.ఎడపల్లి,బోధన్ రూరల్,కోటగిరి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో సబ్ డివిజన్ పరిధిలోని మొత్తం10 గన్ లైసెన్సు కలిగినటువంటి వారిని డిపాజిట్ చేయమని తెలియజేయగా ఆరుగురు డిపాజిట్ చేయడం జరిగింది.మిగతా నాలుగు గన్ లైసెన్సులు బ్యాంకులకు సంబంధించినవి గలవు. ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు ఎక్కడ ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్తగా పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 1384 మందిని సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిపి పి.సాయి చైతన్య తెలిపారు.

# పారిశుద్ధ్యం పై అధికారులకు చిత్తశుద్ధి ఏది

**పారిశ్రామికవాడలో పారిశుద్ధ్య నిర్వాహణపై అధికారుల శీతకన్ను..!**


**పరిశ్రమల నుంచి వ్యర్థాలను రోడ్లపైకి, డ్రైనేజీలోకి వదులుతున్న వైనం**

**వెరసి మురుగు, వ్యర్థాలతో నిండుతున్న రోడ్లు**


**ప్రయాణాలు సాగించలేక అవస్థలు పడుతున్న ప్రజలు**

**అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు**

**చర్యలు తీసుకోవాలని కోరిన కాంగ్రెస్ నాయకులు కోలుకురి శ్రీనివాస్ రెడ్డి**







రాజేంద్రనగర్ నేటి శుభోదయ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో కాటేదాన్ పారిశ్రామికవాడలో పారిశుద్ధ్య నిర్వాహణ చేపట్టడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులుచూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండటంతో పారిశుద్ధ్యం పూర్తిగా దారి తప్పింది. దీంతో స్థానికంగా పారిశుద్ధ్యాన్ని పట్టించుకునే వారు కరువయ్యారు. వెరసి స్థానికంగా నిత్యం అపరిశుభ్ర వాతావరణం కనిపిస్తుంది. పట్టించుకోవాల్సిన అధికారుల మౌనం కారణంగా స్థానికంగా ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే పారిశ్రామికవాడలో బతుకుదెరువు కోసం వచ్చి జీవనం సాగించే వారు ఎందరో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారుసైతం ఇక్కడే జీవనాన్ని సాగిస్తున్నారు. అయితే ఈ పారిశ్రామికవాడలో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో స్థానికంగా బాబుల్‌రెడ్డి నగర్‌లో కంపెనీలలో ప్లాస్టిక్ కవర్లు రీసైక్లింగ్ చేసే పరిశ్రమలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. స్థానికంగా వాటిని రీ సైకిల్ చేయడం ద్వారా ఉత్పన్నమైన మురుగు, వ్యర్థాల పట్ల స్థానికంగా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు స్థానికంగా ఉన్న నివాసాలకు తీవ్ర దుర్గంధం వ్యాప్తి చెందడంతో పాటు వ్యర్థాలను డ్రైనేజీలోకి వదులుతున్నారు. ఈ కారణంగా స్థానికంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాలపై దృష్టి పెడితే ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కావనే వాదనలు ఉన్నాయి. అధికారులు ఈ ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

### డ్రైనేజీ జామై..నరకం..!



స్థానికంగా వ్యర్థాలను రోడ్లపై వదలడం, డ్రైనేజీ కాలువలలోకి వదలుడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కారణంగా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిలిచిపోయి రోడ్లపై మురుగునీరు వచ్చి చేరుతుంది. తద్వారా సాధారణ ప్రజలు ప్రయాణాలు సాగించలేకపోతున్నారు. ఈవిషయాన్ని అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉందని, స్థానికంగా ప్రయాణాలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు వివరిస్తున్నారు.దీనికి తోడు తీవ్ర దుర్గంధం వేధిస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.



### అధికారులు చర్యలు తీసుకోవాలి - కాంగ్రెస్ నాయకులు కోలుకురి శ్రీనివాస్ రెడ్డి

స్థానికంగా ఈ నీటిని రోడ్లపైకి వదలడం, వెరసి డ్రైనేజీ వ్యవస్థ నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ అధికారులు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.

## వికారాబాద్ రాజీవ్ గృహకల్ప కాలనీలో కుక్కల దాడి కలకలం

**చిన్నారి పై దాడి - ప్రజలలో భయాందోళన**



నేటి శుభోదయ వికారాబాద్ 08డిసెంబర్ : వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో ఓ చిన్నారి మీద ఆవారా కుక్కలు దాడి చేయడం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనతో కాలనీ వాసులు భయంతో బయటకు రావడానికే వెనుకాడుతున్నారు. స్థానికుల చెపుతున్నట్టు "ఇదేం కొత్త విషయం కాదు, గత కొన్ని రోజులుగా కుక్కల బెడద ఎక్కువైంది. పిల్లలు, మహిళలు రోడ్డుపైకి రావాలంటేనే భయంగా ఉంది."

### మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం:

ఘటన జరిగిన తర్వాత మున్సిపల్ అధికారులు ఒకరోజు నామమాత్రంగా కుక్కలు పట్టే ప్రయత్నం చేసి మళ్లీ పాత స్థితికి చేరిపోయారు. ఇలానే చూస్తూ పోతూ ఉంటే, మరోసారి ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉంది అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కి ప్రతి వార్డులో కుక్కలు సంచరిస్తూనే ఉంటాయని ఆవేదన

### ప్రజల డిమాండ్:

శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలి కుక్కల శిక్షణ, నివారణ కోసం ప్రత్యేక బృందం ఏర్పాటవ్వాలి బాలల రక్షణకు చురుగ్గా స్పందించాలి అన్నారు

## గూడూర్ గ్రామానికి ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చుతా

**గూడూరు సర్పంచ్ అభ్యర్థి పెండ్లిమడుగు రాజు గౌడ్**

**బ్యాట్ గుర్తుకు ఓటు వేయండి..అభివృద్ధిని సాధించుకోండి**





గూడూరు గ్రామాభివృద్ధికి తాను ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉంటానని గూడూరు సర్పంచ్ అభ్యర్థి పెండ్లిమడుగు రాజు గౌడ్ అన్నారు.పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గూడూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి పెండ్లిమడుగు రాజు గౌడ్ ను బ్యాట్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620